www.quicktodaynews.com

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 144 | మంగళవారం, ఫిబ్రవరి 13 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# కేసీఆర్ సభకు ఎందుకు రాలేదు..?

- దక్షిణ తెలంగాణ కృష్ణా జలాలపై ఆధారపడి ఉంది
- హరీశ్‌రావు సభలో పచ్చి అబద్దాలు చెబుతున్నారు
- ఈ రోజు తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో కీలక ఘట్టం ప్రాజెక్టులను
- కేఆర్ఎంబీకి అప్పగించేది లేదు
- అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రజా ప్రభుత్వం పెట్టింది
- ప్రభుత్వం నిర్ణయాన్ని కేసీఆర్ స్వాగతిస్తున్నట్టా..?
- అసెంబ్లీకి హాజరు కానందున వ్యతిరేకిస్తున్నట్టా..?
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- ఏపీకి కృష్ణాజలాలను ధారపోసింది కేసీఆరే
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కేఆర్ఎంబీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** తెలంగాణ బడ్జెట్ సెషన్ వాడీవేడిగా జరుగుతోంది. కృష్ణా జలాలపై చర్చ జరిగింది. ఇలాంటి కీలక సమయంలో సభకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు రాకపోవడాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణ కృష్ణా జలాలపై ఆధారపడి ఉందని సీఎం పేర్కొన్నారు. హరీశ్‌రావు సభలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత చర్చల్లో పాల్గొనకపోవడాన్ని తప్పుపట్టారు. కృష్ణా జలాలపై చర్చ జరుగుతుంటే ఒక వ్యక్తి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తిని కరీంనగర్ నుంచి తరిమికొడితే.. మహబూబ్‌నగర్ వాసులు ఎంపీగా గెలిపించారన్నారు. ఇంత ముఖ్యమైన అంశంపై మాట్లాడేందుకు కేసీఆర్ ఎందుకు రాలేదని నిలదీశారు. ఈ రోజు తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో కీలక ఘట్టంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణ ప్రాణ ప్రదమైన కృష్ణా జలాలపై అసెంబ్లీలో ప్రజా ప్రభుత్వం చర్చ పెట్టిందన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రజా ప్రభుత్వం పెట్టిందన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని కేసీఆర్ స్వాగతిస్తున్నట్టా..? అసెంబ్లీకి హాజరు కానందున వ్యతిరేకిస్తున్నట్టా..? అని ప్రశ్నించారు. ఒకప్పుడు ఎంపీగా బిక్ష పెట్టిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రయోజనాలే పట్టని కేసీఆర్‌కు తెలంగాణ ప్రయోజనాలు పడతాయా? అని నిలదీశారు. నీళ్లపై కీలక చర్చ జరుగుతున్నప్పుడు.. ఆ వ్యక్తి ఫాం హౌస్‌లో పడుకున్నారని కేసీఆర్ ను ఉద్దేశించి విమర్శించారు. మరోవైపు బీఆర్ఎస్ నేత సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుపై సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. పద్మారావును నిజమైన తెలంగాణ ఉద్యమకారుడిగా పేర్కొన్నారు. ఆయనకు ప్రతిపక్ష నాయకుడు చేస్తే బాగుంటుందన్నారు. 551 టీఎంసీల నీళ్లు తెలంగాణకు రావాలని.. ఉత్తమ్‌కుమార్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారని.. ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ అనుకూలమా కాదా చెప్పాలి? అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువదీరిన తర్వాత ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం కోసం అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారు. ఆ సమయంలో కేసీఆర్ తుంటికి శస్త్ర చికిత్స జరిగి విశ్రాంతి తీసుకున్నారు. అందువల్లే ఎమ్మెల్యేగా కూడా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఇటీవల అసెంబ్లీకి స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ ఛాంబర్ లో శాసనసభ్యుడిగా

మిగతా 4లో...

### తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

### హుక్కా కేంద్రాలను

# నిషేధిస్తూ చట్టం

### పొగాకు ఉత్పత్తుల ప్రచారంపైనా రాష్ట్రం నిషేధం ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** తెలంగాణ ప్రభు త్వం సంచలన నిర్ణయం తీసు కుంది. హుక్కాపై నిషేధం విధించింది. తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేది ంచే సవరణ బిల్లును ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదించింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సిగరెట్ పొగ కంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. యువతకు హుక్కా వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం. ఒక సిగరెట్‌తో పోల్చితే, ఒక హుక్కా సెషన్‌లో దాదాపు 125 రెట్లు పొగ,

మిగతా 4లో...

### ఉద్యోగ నియామక పరీక్షల

# వయోపరిమితి పెంపు

### 46 ఏళ్ల వరకు ఉద్యోగాలకు దరఖాస్తుకు అవకాశం

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** ఉద్యోగ నియామక పరీక్షల వయోపరిమితి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. 46 ఏళ్ల వరకు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే విధంగా వయో పరిమితి సడలింపుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా.. వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచి త్వరలోనే టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 నిర్వహిస్తామని శాసనసభలో ప్రకటించారు. కొన్ని నిబంధనల కారణంగా టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన ఆలస్య మైందని.. త్వరలోనే గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలో తాజాగా వయో పరిమితి 46 ఏళ్లకు పెంచాలని తీసుకున్న నిర్ణయంతో జీవో విడుదల చేశారు.
టీఎస్‌పీఎస్సీ గ్రూపు-1 పోస్టుల భర్తీ కోసం మళ్లీ నోటిఫికేషన్ జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను టీఎస్‌పీఎస్సీ ఇప్పటికే పూర్తి చేయగా.. సుప్రీంకోర్టులో కేసు కొంత వరకు అడ్డంకిగా మారింది. దీంతో తాజాగా ఆ కేసును ప్రభుత్వం ఉపసంహరించుకునేందుకు సిద్ధమవ్వ డంతో.. గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలకు లైన్ క్లియరైంది. పేపర్ లీకేజీతో మొదటి సారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దవ్వగా.. రెండోసారి నిర్వహించిన ప్రిలిమి నరీకి అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోకపోవడంతో అక్రమాలకు అవకాశం ఉండటంతో పాటు ఓఎంఆర్ షీట్ల సంఖ్యలోనూ తేడాలున్నాయని అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లారు.

మిగతా 4లో...

### ఏ ఉద్యోగం చేస్తున్నామన్నది కాదు

# దేశానికి సేవచేయడమే ముఖ్యం

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** నియామకాల ప్రక్రియ ను తమ ప్రభుత్వం పారదర్శ కంగా మార్చిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సోమవారం ఆయన 'రోజ్‌గార్ మేళా' కింద ఉద్యో గాలు పొందిన లక్షమంది కిపైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందించి మాట్లాడారు. తమ ప్రభుత్వం నియామక ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తోందని పీఎం మోదీ అన్నారు. ప్రతి ఒక్క అభ్యర్థి తన

మిగతా 4లో...



### కృష్ణాపై విజయం

# సాధించాం

### కేటీఆర్ ట్విట్టర్ ఆనందం

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణ ను కేంద్రానికి అప్పగించబోమంటూ సోమవారం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్న వేళ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదిక గా ఆసక్తికరంగా స్పందించారు. బీఆర్ఎస్ తలపెట్టిన 'ఛలో నల్గొ ండ ఎఫెక్ట్!' కారణంగా అధికార పార్టీ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్ట బోతో ందని వ్యాఖ్యానించారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సాధించిన తొలి విజయం ఇదని

మిగతా 4లో...

# కాంగ్రెస్ చెప్పిన విషయాలు అవాస్తవాలు

### మీడియాతో చిట్ చాట్‌లో కేటీఆర్

వివరాలు 2లో

రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర

# షెడ్యూల్ మార్పు



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర షెడ్యూ ల్ మార్పుకాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతోంది. అయితే త్వరలో జరగనున్న యూపీ షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటుచేసుకు ంది. ఈ నెల 16న ఉత్తరప్రదేశ్‌లోకి రాహుల్ యాత్ర ప్రవేశించను ంది. అయితే నెక్స్ట్ వీక్ నుంచి అక్కడ బోర్డు

మిగతా 4లో...

### నేడు అధికార కాంగ్రెస్ నేతల

# కాళేశ్వరం సందర్శన

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** కాళేశ్వరంప్రాజెక్ట్ లోని మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ లోపాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా పరిశీలించనున్నారు. దాదాపు 80 మంది ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి ఆయ న మంగళవారం మేడిగడ్డ బ్యారేజీ వద్దకు రానున్నారు. బ్యారేజీలో నిర్మాణ లోపాలు, కుంగుబాటుకు కారణాలను అధికారులు ఆయనకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు.



మిగతా 4లో...

## సిబ్బంది సమస్యల

# పరిష్కారం కోసం కృషి

### నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (క్విక్ టుడే) :** నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ.ఆర్ సిబ్బందికి ఏర్పాటు చేసిన దర్బారులో సిబ్బంది సమస్యల పరిష్కారం, సంక్షేమ సౌకర్యాల కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల బందోబస్తులు, ఎస్కార్ట్ తదితర విధి నిర్వహణలో సిబ్బందికి ఎదురయ్యే సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కార దిశగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది క్రమ శిక్షణతో ఇష్ట పూర్వకంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. వివిధ బందోబస్తులు నిర్వహించే సమయల్లో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. విధి నిర్వహణ తో పాటు ఆరోగ్యంగా ఉండటం కూడా ముఖ్యమని అందరూ ఆరోగ్యం మీద దృష్టి పెట్టాలని అన్నారు. అందుకోసం ప్రతి రోజూ వ్యాయామాలు రోజు వారి దినచర్యలో భాగం చేసుకోవాలని అన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో బిజీ కారణంగా సరియైన సమయంలో ఆహారం తీసుకోక అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ఎల్లప్పుడూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని సూచించారు. సిబ్బంది కుటుంబ సంక్షేమం కోసం కృషి చేస్తాన్నామని, వాటిని సద్వినియోగం చేసుకొని క్రమ శిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ కె.హనుమంత రావు, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసు,ఆర్.ఐలు హరిబాబు, సంతోష్, సురప్పా నాయుడు, ఆర్ ఎస్ ఐలు, కల్యాణ్ రాజ్, రాజీవ్ నాగరాజు, మమత సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా

# నిబంధనలు పాటించాలి

### ఆర్టీఏ యాదాద్రి భువనగిరి జిల్లా అధికారి గంటా రవీందర్



**గుండాల, క్విక్ టుడే :** గుండాల భారత ప్రభుత్వం ఆదేశానుసారం జనవరి 15 నుండి ఫిబ్రవరి 14 వరకు రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా పెండింగ్ లో ఉన్న చాలాన్లు చెల్లించాలని ఆర్టీఏ యాదాద్రి భువనగిరి జిల్లా అధికారి గంటా రవీందర్ అన్నారు. ఇందులో భాగంగా ప్రతి యజమాని ప్రభుత్వ సబ్సిడీని వినియోగించుకొని పెండింగ్‌లో ఉన్న చలానాలు మీ మీ ప్రాంతాల్లో ఉన్న మీ సేవల ద్వారా చెల్లించుకోవాలని అన్నారు. 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉన్న యువత రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా మరణిస్తున్నారని రోడ్డు నిబంధన పాటించి ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ప్రతి వ్యక్తి కూడా హెల్మెట్ ధరించి తన ప్రాణాలతో పాటు ఎదురుగా వచ్చే వాహనదారుడి ప్రాణాలు కూడా కాపా డాలని కోరారు. హెల్మెట్ ధరించని వారు ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ ప్రమాదాల ద్వారా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోవడమే కాకుండా గాయాల పాలవుతూ క్షతగాత్రులు అవుతున్నారని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న యువత రక్తదాన శిబిరాల ద్వారా తమ రక్తాన్ని దానం చేసి ఎదుటి వారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడిపినట్లయితే బండి ఇచ్చిన తల్లిదండ్రులు, ఆ వాహనం యొక్క వాహనదారులతోపాటు పిల్లలపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఒకవేళ వారు ఏదైనా యాక్సిడెంట్ చేస్తే కుటుంబ సభ్యులే బాధ్యులవుతారని అన్నారు. రోడ్డు భద్రతా నిబంధన పాటించి ప్రతి ఒక్కరూ క్షేమంగా ఉండాలని ఆయన కోరుతున్నారు.

## కావ్య కృష్ణారెడ్డి శిబిరం తప్పిదమే

# బీఎంఆర్ ఆగ్రహానికి కారణం

### - బీద సమక్షంలో ఇద్దరు సర్పంచులు, ఒక ఎంపీటీసీ ఒక వార్డు ముఖ్య నేత వైసీపీలో చేరిక



**కావలి, (క్విక్ టుడే) :** టిడిపి ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత కావ్య కృష్ణారెడ్డి శిబిరం చేస్తున్న కొన్ని తప్పిదాలే ఈరోజు రాజ్యసభ సభ్యులు వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు బీద మస్తాన్ రావుకు ఆగ్రహం తెప్పించినట్లు సమాచారం. బీఎంఆర్ గ్రూప్స్ లో ఎంప్లాయ్ గా ఉన్న గొళ్ల మురళి, కావ్య ఇంటి దగ్గర ఉన్న రామాయపట్నం పోర్టు పనిమీద వెళుతుండగా కావ్య శిబిరం దగ్గర ఉన్న కొందరు మురళిని పిలిచి కావ్యకు పరిచయం చేసి ఫోటోలు తీసి, తీసిన ఫోటోలను ఆయన దగ్గర ఉన్నటువంటి వ్యక్తులు సోషల్ మీడియాలో హడావుడి చేసి మస్తాన్ రావు పై బురదజల్లే కార్యక్రమం చేయటం ఆయనకు ఆగ్రహం తెప్పించింది. దానికి ప్రతి చర్యగా కావ్య తో ఉన్నటువంటి టీడీపీ నేతలైన ఇద్దరు మాజీ సర్పంచులు సిరిపురం సర్పంచ్ కమతం బలరాం, కొత్తపల్లి మాజీ సర్పంచ్ పొనగంటి మాల్యాద్రి నాయుడు, అనగారిపాళెం మాజీ ఎంపీటీసీ మక్కి భాస్కర్ ,11టిడిపి ముఖ్య నాయకులు మైనంపాటి జగదీష్ ,ఆయన సతీమణి మంజులను వైసీపీలోకి ఆహ్వానించి కండువాలు కప్పి వైసీపీలో చేర్చి ప్రతీకారం తీర్చుకొనేలా చేసినట్లు సమాచారం. వీటితోనే కాకుండా ఇంకా నియోజకవర్గలోని టిడిపి నేతలతో బీద మస్తానురావు టచ్ లో ఉన్నట్టు తెలుస్తోంది. కావ్య శిబిరం చేసిన తొందరపాటు నిర్ణయం టిడిపిలో చీలికలు తెచ్చే వరకు వస్తుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ముందు ముందు కావలి నియోజకవర్గం లో జరిగే రాజకీయ క్రీడలు తీవ్ర హిట్ పుట్టించకపోవు.

## పీఎం విశ్వకర్మ స్కీం ద్వారా

# చేతివృత్తుల వారికి చేయుత

### మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ కలెక్టరేట్, క్విక్ టుడే :** కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం సోమవారం నిర్వహించారు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 18 రకాల చేతి వృత్తుల వారికీ పి ఎం విశ్వకర్మ స్కీం ద్వారా ఆర్థిక సహాయం అందించడం ద్వారా అంతరించి పోతున్న హస్త కళలకు జీవం పోసినట్టు అవుతుందన్నారు. ఈ స్కీం కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఆధార్, రేషన్ కార్డులు జత చేసి గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిని జిల్లా స్థాయి లో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రాష్ట్ర స్థాయి లో గుర్తింపు కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. గుర్తింపు కార్డు పొందిన వారికీ అవసరమైన ఉపకరణాలు పి ఎం విశ్వకర్మ స్కీం ద్వారా మొదటి విడతగా 50 వేలు అందజేస్తారు, తదుపరి అవసరమైన మేరకు లక్ష నుండి రెండు లక్షల వరకు ఋణం ఇవ్వడం జరుగుతుందన్నారు. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక లక్ష్యం 18370 కోట్లు కాగా, 44287 కోట్లు మంజూరు చేసి 241 శాతం తో లక్ష్యాన్ని అధిగమించారన్నారు. లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు తమ పనితీరును మెరుగు పరచుకోవాలన్నారు. పట్టాన ప్రాంతమైన మేడ్చల్ జిల్లాలో యువతకు ఉన్నత విద్యా కై ఎక్కువ శాతం రుణాలు అందించడం ద్వారా యువత ఉన్నత విద్యా ప్రమాణాలను పొంది వారి బంగారు భవిష్యత్తుకు మైలు రాయి అవుతుందన్నారు. రైతులకు పంట రుణాలు, టర్మ్ లోన్ లు, వ్యవసాయ అనుబంధ రుణాలు విరివిగా అందించాలని సూచించారు. ఎస్సి,ఎస్టీ,బిసి, మైనారిటీ , పరిశ్రమలు, డిఆర్ డిఓ తదితర శాఖల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్య, గృహ నిర్మాణం, ఇతర ప్రాధాన్యత రంగాలకు అర్హులైన పేద లబ్దిదారులకు మంజూరు చేయాలనీ కోరారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికి అవగాహన కలిగిస్తూ విరివిగా రుణాలు అందించాలని కోరారు. ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిర్ణిత గడువులోగా రుణాలు మంజూరు చేయాలనీ అన్నారు.బ్యాంకులో దరఖాస్తులు పెండింగులో లేకుండా చూసుకోవాలని, తిరస్కరణకు గురైన వాటిని పరిశీలించి తగు రీతిలో బ్యాంకులు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి నెలకొకసారి లేనిచో రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా బ్యాంకర్స్ బెనిఫిషరీ మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరినారు. స్వయం సహాయక సంఘాల రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వన్ టైం సెట్టిల్మెంట్ పై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదేవీలపై అవగాహనా కలిగించాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో కెనరా బ్యాంకు డిజిఎం సంజయ్ కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, ఆర్బీఐ ఎల్ డి ఓ గోమతి , నాబార్డ్ అధికారి రమేష్, జి ఎం డి ఐ సి రవీందర్, జిల్లా వ్యవసాయాధికారిణి మేరీ రేఖ, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి, , ఆయా బ్యాంకుల మేనేజర్లు, డీఆర్డీవో పద్మజ రాణి, మెప్మా, ఎస్సీ కార్పొరేషన్, డీఐసీ, కేవీఐసీ, ఆర్బీఐ, నాబార్డుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో 2024

# సీపీఐ పార్టీ సభ్యత్వం నమోదు



**మేడిపల్లి, క్విక్ టుడే :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2024, సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో ఈ సభ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ.. ఈ సభ్యతంను కార్మికులు, కర్షకులు, వివిధ రంగాలలో ప్రైవేట్ సెక్టార్ లో పనిచేస్తున్న ఉద్యోగులు సిపిఐ పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. సిపిఐ పార్టీ పేదల పక్షాన నిలబడి, పేదల కోసం పనిచేస్తుందన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై నిలదీస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండలం ఏఐటీయూసీ కార్యదర్శి దండు రమేష్, ఇంద్రానగర్ శాఖ కార్యదర్శి మాచర్ల కనకయ్య, సిపిఐ పార్టీ సభ్యులు వెంకటమ్మ, లక్ష్మీ, మణెమ్మ, సుజాత, రమేష్, ఎన్. ఆంజనేయులు, ఎన్.రజిత, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి
### పోలీస్ గ్రీవెన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ చందన దీప్తి

**నల్లగొండ, ఫిబ్రవరి 12 (క్విక్ టుడే) :**
ప్రజా సమస్యల పరిష్కరిస్తూ, ప్రజలకు పోలీసు శాఖను మరింత సేవ చేయడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ చందన దీప్తి కోరారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.

సోమవారం వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## ఘనంగా భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు



**గుండాల,క్విక్ టుడే :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో దేవుళ్ళ బండమీద మార్కండేయ స్వామి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామి దేవాలయం కోసం నిర్మించిన బేస్మెంట్ దగ్గర పద్మశాలి కుల దైవమైన శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి జయంతి సందర్భంగా పద్మశాలి కుల పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో పాల్గొన్నవారు చేనేత సహకార సంఘం అధ్యక్షులు దుడుక ఉప్పలయ్య, చేనేత నాయకులు చిందం ప్రకాష్, కుల పెద్ద కస్తూరి మధు దుడుక సత్యం, దోర్నం గోపాల్, రమేష్ బోల్లం, యాదగిరి పెంటయ్య, శ్రీహరి నరసింహ రామాంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పిఎస్ పరిధిలో వ్యక్తి అదృశ్యం



**మేడిపల్లి, క్విక్ టుడే :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం అయ్యాడు. చెంగిచెర్లలోని శ్రీ లక్ష్మీనరసింహ హిల్స్ కు చెందిన విజయ్ చక్రవర్తి (39) డిసెంబర్ 27వ తేదీన మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో బొల్లి గూడెం లోని తన కూరగాయల దుకాణం నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆయన భార్య ప్రశాంతి భర్త విజయ్ చక్రవర్తికి ఫోన్ చేయగా స్విచ్చాప్ అని వస్తోంది. గతంలో కూడా ఆమె భర్త ఇదే మాదిరిగా ఇంట్లోంచి బయటకు వెళ్లి కొన్ని రోజుల తర్వాత తిరిగి వచ్చేవాడు. కానీ ఈసారి మాత్రం తిరిగి రాకపోవడంతో తన భర్త గురించి ఎంత వెతికినా సమాచారం దొరకలేదు. స్నేహితులు, బంధువులు తెలిసిన వారి వద్ద ఆరా తీసినా అతని ఆచూకీ లభించలేదు. దీంతో ప్రశాంతి మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆచూకీ లభించిన వారు ఈ ఫోన్ నెంబర్ల 8712662702, 9441206383 కు ఫోన్ చేయగలరు.

## నల్లగొండలో కెసిఆర్ సభను విజయవంతం చేయాలి

### బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (క్విక్ టుడే) :**
నల్లగొండ జిల్లాలో కృష్ణా నది జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సమక్షంలో ఈనెల 13న జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్యకోరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో మాచర్ల భద్రయ్య ఆధ్వర్యంలో వాల్ రైటింగ్స్ ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతంగా తయారై అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు తరలిరావాలన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో బహిరంగ సభకు హాజరై విజయవంతం చేసి టీఆర్ఎస్ పార్టీకి తిరుగు లేదని మరో మారు రుజువు చేయాలన్నారు. కేసీఆర్ రాకతో ప్రతి సమస్య పరిష్కారం అవ్వడంతో పాటుగా అభివృద్ధి జరగడం ఖాయమని భద్రయ్య పేర్కొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 149 ఆర్జీలు

### మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి



**మేడ్చల్ కలెక్టరేట్, క్విక్ టుడే :** సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 149 ఆర్జీలను పి డి, డి ఆర్ డి ఓ పద్మజ తో కలిసి స్వీకరించినట్లు లా ఆఫీసర్ చంద్రావతి తెలిపారు. ఆర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## క్లాక్ టవర్ సెంటర్‌లో కేసీఆర్ మోసాలను వివరిస్తాం

**-ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా నల్లగొండ ప్రజలకు తెలియజేస్తాం**
**-కృష్ణానది నీటిని ఏపీకి అందించింది కేసీఆర్ అని అందరికీ తెలుసు**
**-మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (క్విక్ టుడే) :**

కృష్ణా నది నుండి ఏపీకి నీటిని అందించింది కేసీఆర్ అన్న సంగతి అందరికీ తెలుసునని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభ ఎందుకు పెడుతున్నారు వారికే అర్థం కావడం లేదని విమర్శించారు. అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో నల్లగొండలో ఏమి పట్టించుకోకుండా నాశనం చేసి మళ్లీ మాయమాటలు చెప్పడానికి వస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నలగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ సభ కంటే ముందు తాను గడియారం సెంటర్లో 10 గంటలకు మీటింగ్ పెట్టి ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడిన అబద్ధాలు, నాటకాలు ప్రజలకు వివరించి తెలియజేస్తామని వెల్లడించారు, సాగునీరు కోసం 2008లో 600 కోట్లతో నాటు ముఖ్యమంత్రి వైయస్సార్ తో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం ప్రారంభించారని 90 శాతం పూర్తి అయిన పల్లెను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క ఒక్క పైసా కేటాయించకుండా నల్లగొండ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. తమ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని, జిల్లాలో ఉన్న ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టును ముందుకు తీసుకుపోలేదని ఘాటుగా విమర్శించారు. నల్లగొండ దత్తత తీసుకుంటాను అన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, నల్లగొండలోని ఒక హైదరాబాద్ రోడ్డు ఒకటి మాత్రమే బాగు చేశారన్నారు. మిగులు బడ్జెట్ లో ఉన్న తెలంగాణని అప్పుల పాలు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తదని వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఇప్పటికే రెండు చేశామని మరొక రెండు నెలల్లో అన్ని అమలు చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నల్లగొండ జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ . నాయకులు పాశం సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి ఇంతియాజ్,శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేతివృత్తిదారుల సంక్షేమం కోసం 20వేల కోట్లు కేటాయించాలి

**నల్లగొండ ఫిబ్రవరి 12 (క్విక్ టుడే) :**



తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో చేతి వృత్తిదారుల సంక్షేమం కోసం రూ. 20వేల కోట్లు కేటాయించి వారిని ఆదుకోవాలని కోరుతూ సోమవారం చేతివృత్తిదారుల సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ మాట్లాడుతూ చేనేత, కల్లుగీత, గొర్ల మేకల పెంపకం దారులు, రజక ,మత్స్య , కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, క్షౌర, శిల్ప ,దూదేకుల, టైలరింగ్, ఒగ్గు కథ, మంద హెచ్చులు గంగిరెద్దులు బ్యాండ్ వాయిద్య, సాంస్కృతిక కళాకారులు నేటికీ వృత్తులను నమ్ముకొని వాటి పైనే ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. ఈ వృత్తులపై బహుళ జాతి కంపెనీలు కార్పొరేట్ శక్తులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఈ వృత్తులను దెబ్బతీయడం వల్ల వృత్తులు కోల్పోయి తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వృత్తులలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర బడ్జెట్లో వృత్తిదారులకు రూ.20వేల కోట్లు కేటాయించి వృత్తిదారుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన రాష్ట్ర ఫెడరేషన్లు కార్పొరేషన్లకు పాలకవర్గాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఈ నిధులను ఖర్చు చేసి చేతి వృత్తిదారులను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ లబ్ధిదారులు వేలాది మంది డీడీలు గట్టి సంవత్సరానికి పైగా గొర్రెల కోసం ఎదురుచూస్తున్న వారికి పెండింగ్ లో ఉన్న రెండో విడత గొర్రెల పంపిణీ వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేదంటే డీడీలు చెల్లించిన వారికి డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల నాయకులు కొండ వెంకన్న, అవిశెట్టి శంకరయ్య, చెరుకు పెద్దలు, సాగర్ల మల్లేష్,సలివొజు సైదాచారి, మురారి మోహన్, గణేష్, శ్రీనివాసచారి,రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## 16న ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం సమ్మె



**నల్లగొండ.ఫిబ్రవరి 12.( క్విక్ టుడే) :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 16న జరుగే కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ భారత ఆహార సంస్థ గొల్లగూడ గోదాం డిపో మేనేజర్ కు, కాంట్రాక్టర్ కందుల వెంకటరమణ గౌడ్ లకు సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెబుతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. రైతాంగానికి మద్దతు ధర చట్టం చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించి 200 రోజులు పని దినాలు, రోజు కూలి 600 కేటాయిస్తూ, పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ సి ఐ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పల్లె నగేష్ క్యాజువల్ వర్కర్స్ నాయకులు శ్రీనివాస్ యూనియన్ కార్యదర్శి సుంకరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం తోనే ఒత్తిడి దూరం

### ఎస్ ఆర్ నల్లగొండ జోనల్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ, ఫిబ్రవరి 12, (క్విక్ టుడే) :** ప్రతిరోజూ యోగా, ధ్యానం చేయడం వల్ల మానసిక ఒత్తిడి దూరమై పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తారని ఎస్ఆర్ విద్యా సంస్థల నల్లగొండ జోనల్ ఇన్‌చార్జి డోనాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ బ్రాంచ్ లో విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహించి మాట్లాడారు. విద్యా సంస్థలో వారానికి ఒకసారి



యోగ, ధ్యానం చేయిస్తామని కాని విద్యార్థులు ఇంటి వద్ద ప్రతిరోజు ధ్యానం చేయాలన్నారు. దీనివల్ల మానసికంగా దృడంగా అవుతారన్నారు. రోజు 15 నిముషాల యోగ చేయడంతో పరీక్షల్లో ఒత్తిడి తగ్గి మెరుగైన మార్కులు సాధిస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, ఏఓ సరితా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏఐ బేస్డ్ నకిలీ రోబో కాల్స్‌పై అమెరికా నిషేధం..

**న్యూఢిల్లీ:** 'డీప్ ఫేక్' ప్రభావం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పైనే పడింది. ఆయన వాయి స్'ను అనుకరిస్తూ కొందరు మోసగాళ్లు ఆర్టిఫిషియల్ బేస్డ్ ఫోన్ కాల్స్ సృష్టించి తప్పు డు ప్రచారం ప్రారంభించారు. దీంతో అమెరికా ప్రభుత్వం అప్రమత్తమైంది. 'ఏఐ ఆధారిత వా యిస్ రోబో కాల్స్'పై నిషేధాజ్ఞలు విధిం చినట్లు అమెరికా ఫెడరల్ కమ్యూనికేషన్ కమి షన్ తెలిపింది.'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ సాయంతో కొందరు నేరగాళ్లు ఫేస్ వా యిస్ రోబో కాల్స్ సృష్టిస్తున్నారు. వాటితో ప్రముఖుల కుటుంబాలను బెదిరించడం, ప్రము ఖుల వాయిస్ ఇమిటేట్ చేసి తప్పుడు సమాచారాన్ని వ్యాపింపజేస్తున్నారు. గతంలోనూ ఈ తరహా ఆడియో, వీడియో కాల్స్ సృష్టించినా ప్రస్తుత ఆధునిక టెక్నాలజీతో ఈ నకిలీ వాయిస్ రోబో కాల్స్ గుర్తించడం కష్టసాధ్యంగా మారింది. ప్రస్తుతం దేశాధ్యక్ష ఎన్నికల సీజ న్‌లో ఈ తరహా ఫేక్ రోబో కాల్స్ కొత్త ముప్పుకు దారి తీస్తున్నాయి' అని ఎఫ్సీసీ కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ చెప్పారు.దీంతో తక్షణం ఏఐ బేస్డ్ రోబోకాల్స్ ను బ్యాన్ చేస్తున్నట్లు ఎఫ్సీసీ కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ తెలిపారు. ఈ ఫేక్ వాయిస్ రోబోకాల్స్ సృష్టించినా, ప్రసారం చేసినా భారీ జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

## నేడు అధికార కాంగ్రెస్ నేతల

ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్దఎత్తున రావడంతో అధికారులు కట్టుది ట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో మరింత అప్రమత్త మయ్యారు. కాళే శ్వరం ప్రాజెక్ట్ లోభాగంగా నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్ట్ దెబ్బతిన్న ప్రాంతాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శి ంచనున్నారు. మంగళ వారం పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, మంత్రులు కలిసి ఆయన స్వయంగా బ్యారేజీని పరిశీ లించ నున్నారు. ప్రజల సమక్షంలోనే అధికారులు బ్యారే జీ దెబ్బతినడానికి కారణాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెల్లడించ నున్నారు. శాసనసభలో నీటిపారుదలశాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన ప్రభుత్వం... అందులో మేడిగడ్డ లోపాల ను ప్రత్యేకంగా ఎత్తిచూపింది. నీటిపారుదల శాఖలో అవినీతి, అక్రమాలపై చర్చించనుంది.సభలో తాము చెప్పి నవన్నీ నిజాలే అని నిరూపించేందుకే ఎమ్మెల్యేల బృం దంతో సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ సందర్శించనున్నారు.

## రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర

ఎగ్జామ్స్ ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో యాత్రను ముందుగానే ముగించాలని రాహుల్ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. యూపీలో ఫిబ్రవరి 22 నుంచి బోర్డు పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

## ఏ ఉద్యోగం చేస్తున్నామన్నది కాదు

సామర్థ్యం ప్రదర్శించేలా సమాన అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగానికి అభ్యర్థి దరఖాస్తు చేసుకొన్నప్పటి నుంచి అపాయింట్‌మెంట్ లేఖను అందుకొనే వరకూ ఉన్న సమయాన్నిపూర్తిగా కుదించామన్నారు. గత ప్రభుత్వాలు నియామక ప్రక్రియల్లో జాప్యం చేసేవారన్నారు. దీంతో అవి సుదీర్ఘంగా సాగేవికావన్నారు.ఉద్యోగాల నియామకం సమయం సుదీర్ఘంగా ఉండడం వల్ల లంచాల వసూళ్లు వంటివి జోరుగా చోటు చేసుకొనేవని పీఎం మోదీ అన్నారు. తమ ప్రభుత్వం నియామకాలను పారదర్శకంగా చేపడుతోందన్నారు. దేశానికి యువత సేవ చేసేలా 2014 నుంచి వారికి సహకరించాలని తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నాని మోదీ పేర్కొన్నారు.తమ ప్రభుత్వం 'వికసిత్ భారత్' ప్రయాణంలో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగిదీ కీలక పాత్రేనని మోదీ అన్నారు. నేడు కొత్తగా చేరుతున్న లక్షమంది ఉద్యోగులు మాకు నూతన శక్తిని అందిస్తారన్నారుత. వారు ఏ శాఖలో చేరారన్నది ముఖ్యం కాదు.. దేశానికి అంకిత భావంతో సేవ చేయడం కీలకమని మోదీ అన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకొంటే ఈ పదేళ్లలో మేం 1.5 రెట్లు అదనంగా ఉద్యోగావకాశాలను కల్పించామని ప్రధాని తెలిపారు. యువతకు 10 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో రోజ్ గార్ మేళా కార్యక్రమాన్ని ప్రధాని మోదీ అక్టోబర్ 2022లో ప్రారంభించారు. తాజాగా ఆయన 'కర్మయోగి భవన్'కు శంకుస్థాపన చేశారు. 'మిషన్ కర్మయోగి' కింద వివిధ వర్గాలను సమన్వయం చేసుకోవడానికి ఈ భవనాన్ని వినియోగించనున్నారు. సామర్థ్యాల పెంపునకు అవసరమైన సంకల్పాన్ని మిషన్ కర్మయోగి బలోపేతం చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రధాని తెలిపారు.

## కృష్ణాపై విజయం

ఆయన అభివ ర్ణించారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించడానికి నిరసనగా (మంగళ వారం) నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ తలపె ట్టిన 'ఛలో నల్గొండ'ఒత్తిడికారణంగానే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్ట బోతోందన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

25 రెట్లు తారు , 2.5 రెట్లు నికోటిన్, 10 రెట్లు కార్బన్ మోనాక్సైడ్ విడుదలవుతుంది. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత దానికి బానిసలవుతారు. ఈ పోకడ ఇటీవల కాలంలో బాగా పెరిగింది. ఈ క్రమంలోనే తెలంగాణలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ సర్కార్ హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా బ్యాన్ చేస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. హుక్కా నిషేధం బిల్లుపై సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి.

## కేసీఆర్ సభకు ఎందుకు రాలేదు..?

కేసీఆర్ ప్రమాణస్వీకారం చేశారు. ఇక ప్రధాన ప్రతిపక్ష నాయకుడి హోదాలో సభకు వస్తారని అందరూ భావించారు. కానీ రాలేదు. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగం రోజు కూడా గులాబీ బాస్ అసెంబ్లీవైపు చూడలేదు. బీఏసీ మీటింగ్ కేసీఆర్, కడియం శ్రీహరి పేర్లను బీఆర్ఎస్ ఇచ్చింది. కానీ బీఆర్ఎస్ అధినేత బీఏసీ సమావేశానికి డుమ్మాకొట్టారు. హరీశ్ రావును పంపించారు. కానీ పేరు లేకపోవడం హరీష్ రావును బీఏసీ మీటింగ్ నుంచి బయటకు పంపారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజైన కేసీఆర్ శాసన సభకు వస్తారని భావించారు. అప్పుడు కూడా కేసీఆర్ గైర్హాజరయ్యారు. బడ్జెట్ పై జరిగిన చర్చలోనూ గులాబీ బాస్ పాల్గొనలేదు. ఇప్పుడు కృష్ణా జలాలపై కీలమమైన చర్చ జరగుతున్న సమయంలో ఆయన రాకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అందుకే స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ రాకపోవడాన్ని తప్పుపట్టారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణా జలాలు తెలంగాణకు ప్రధాన ఆధారమని.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నాడు విఫలమైందని ధ్వజమెత్తారు. కృష్ణాజలాలపై గత ప్రభుత్వం సరైన వాదనలను వినిపించలేదన్నారు. ఏపీ ప్రభుత్వం అదనపు నీటిని తరలిస్తున్నా మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు. ఇన్ ఫ్లో తగ్గి.. డైవర్షన్ పెరిగిందన్నారు. పాలమూరు-రంగారెడ్డికి రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదని విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో 1200 టీఎంసీలు డైవర్ట్ అయినట్లు పేర్కొన్నారు. 811 టీఎంసీలలో కేవలం 299 టీఎంసీలనే క్లెయిమ్ చేశారని.. అలాంటి బీఆర్ఎస్ 50 శాతం కావాలని మాట్లాడటం వింతగా ఉందన్నారు. చేసిందంతా చేసి.. నల్లగొండలో సభ పెడితే ఏం లాభం ఉంటుందని ప్రశ్నించారు.నీటి పంపకాల విషయంలో గత ప్రభుత్వం ఎలాంటి అబ్జెక్షన్ చెప్పకుండా మిన్నకుండిపోయిందన్నారు. ఏపీ సీఎం జగన్ కు.. నాటి తెలంగాణ సీఎం కేసీఆర్ కృష్ణా జలాలను ధారపోశారని ఘాటు విమర్శలు చేశారు. ఇకపై సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా కృష్ణాజలాలను తరలించే ప్రసక్తే లేదన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికీ అప్పజెప్పే ప్రసక్తే లేదన్నారు. కృష్ణాజలాలపై వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతామన్నారు. నదీజలాల పంపకాల్లో అన్యాయం జరిగిందనే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడితే.. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా అన్యాయమే జరుగుతుందని మంత్రి ఉత్తమ్ వాపోయారు. బీఆర్ఎస్ వచ్చాక కృష్ణాజలాల్లో మరింత అన్యాయం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో.. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీకి వెళ్లి 299 టీఎంసీలు పంపకానికి ఒప్పుకుని.. నీటి వాటాలో తెలంగాణకు శాశ్వత నష్టం చేశారని దుయ్యబట్టారు. కృష్ణాజలాలపై ఏపీ సీఎం జగన్, కేసీఆర్ ఏకాంత చర్చలు జరిపారని.. ఈ విషయాన్ని స్వయంగా జగనే అసెంబ్లీలో చెప్పారన్నారు. శ్రీశైలం నుంచి రోజుకు 3 టీఎంసీల నీరు ఏపీకి వెళ్తుందని, దీనిపై ఎప్పుడైనా కేసీఆర్ నోరువిప్పి మాట్లాడారా ? అని ప్రశ్నించారు. నాడు బీఆర్ఎస్ చేసిన ఘనకార్యంతో.. నేడు నాగార్జునసాగర్ డ్యాం ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.

## జేఈఈ మెయిన్ సెషన్ -1 తుది కీ విడుదల

**న్యూఢిల్లీ :** దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ మెయిన్ తొలి విడత పర్క్షల తుది కీ విడుదలైంది. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఈ పరీక్షలను ఎన్టీఏ( నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్వహించింది. ఇ వాళ తుది కీని విడుదల చేసింది. త్వరలోనే ఫలితాలను వెల్లడించనుంది.జనవరి 24 ను ంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు నిర్వహించిన జేఈఈ మెయిన్ సెషన్-1 పరీక్షలకు 12,9 5,617 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, 12,25,529 మంది హాజరయ్యారు. తుది కీ కోసం అనే వెబ్‌సైట్‌ను సందర్శించొచ్చు.

# స్వల్ప స్థాయి ఎండల్లోనే మరణాలు అధికం..

## స్టడీలో తేల్చిన వాతావరణ శాస్త్రవేత్తలు

**న్యూఢిల్లీ:** ఎండలు దంచికొట్టిన రోజుల్లో కన్నా.. స్వల్ప స్థాయిలో ఎండలు మండే రోజుల్లోనే ఎక్కువ శాతం మంది మరణిస్తుంటారని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఇండియాలో నిర్వహి ంచిన ఓ స్టడీ ఆధారంగా ఈ విషయాన్ని నిర్ధారించారు. జర్నల్ ఎన్విరాన్మెంట్ ఇంటర్నేషనల్ లో ఆ స్టడీని ప్రచురించారు. ఉష్ణోగ్రతలు పెరిగిన సమయంలో సంభవించే ఆరోగ్య సమస్యల గురించి మరింత అధ్యయనం చేయాల్సి ఉందని స్వీడెన్‌లోని కరోలిన్స్కా ఇన్స్‌టిట్యూట్ రచయిత జీరోయిన్ డీ బాంట్ తెలిపారు.ఇండియాలో 2008 నుంచి 2019 మధ్య పది నగరాల్లో నమోదు అయిన హీట్‌వేవ్ మరణాల గురించి ఆ స్టడీలో పబ్లిష్ చేశారు. వేర్వేరు ప్రాంతాల్లో 95 శాతం కన్నా ఎక్కువ వేడి ఉన్న రోజులను ఎంపిక చేసుకుని ఆ అంశాన్ని పరిశోధకులు స్టడీ చేశారు. విభిన్న ప్రాంతాల్లో హీట్‌వేవ్ ఎలా ఉంది, ఆ పరిస్థితుల్లో కలిగే ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేశారు.కనీసం అయిదు రోజుల పాటు స్వల్ప స్థాయిలో ఎండలు కొట్టే రోజుల్లో మరణాలు 33 శాతం అధికంగా ఉన్నట్లు అంచనా వేశారు. అయితే కేవలం ఒక్క రోజు మాత్రమే ఎండ అధికంగా ఉండే రోజుల్లో మరణాల రేటు కేవలం పది శాతం మాత్రమే పెరిగినట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆశ్చర్యకరమైన రీతిలో స్వల్ప స్థాయిలో ఎండలు దంచే రోజుల్లోనే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నట్లు స్టడీలో తేల్చారు.స్వల్ప స్థాయి ఎండలు ఎక్కువ రోజులు ఉండడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నట్లు అధ్యయనంలో పేర్కొన్నారు. అతిగా ఎండలు దంచికొట్టే రోజులు తక్కువ అని, అవి అప్పుడప్పుడు వస్తుంటాయని, అందుకే ఆ



రోజుల్లో మరణాలు సంఖ్య తక్కువే ఉంటుందన్నారు.

# రథ సప్తమి ప్రాముఖ్యత ఏంటి.. ఆ రోజు జిల్లేడు,

## రాగి ఆకులతో స్నానం ఎందుకు చేయాలి ?

**న్యూఢిల్లీ:** 'ఏడు గుర్రాలను అధిరోహించిన వాడు, అదితి-కశ్యపుల పుత్రుడు, తెల్లని పద్మాన్ని చేతిలో ధరి ంచిన వాడు అయిన సూర్యభగవానుడికి మనసారా నమస్కారం చేస్తున్నాను' అని పై శ్లోకానికి అర్థం. ప్రత్యక్ష నారాయణుడైన సూర్యుడు జన్మించిన మాఘ శుద్ధ సప్తమిని రథ సప్తమిగా చేసుకోవడం సంప్రదాయం. సకల ప్రాణులకూ ఆరోగ్యాన్నిచ్చే దైవం ఆదిత్యుడు. మయూరుడనే సంస్కృత కవి కుష్ఠురోగ పీడితుడై సూర్యుడిని ఆరాధించి, సూర్య శతకాన్ని రచించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాడని కథనం. రామ, రావణ యుద్ధ సమయంలో అగస్త్యుడు రఘురాముడికి ఆదిత్య హృదయం ఉపదేశించాడు. ఆదిత్యుణ్ని ఆరాధించిన తర్వాత శ్రీరాముడు సర్వ శక్తి సమన్వితుడై రావణాసురుణ్ని సంహరించాడు. ఆరోగ్యవృద్ధికి, ఐశ్వర్య ప్రాప్తికి ఆదిత్య హృదయ స్తోత్రం పఠించాలని పెద్దలు సూచించారు. సూర్యోపాసనతో సత్రాజిత్తు రోజుకు ఏడు బారువుల బంగారాన్నిచ్చే శమంతకమణి పొందాడని పురాణ కథనం.సూర్యుడు ఆవిర్భవించిన రథ సప్తమి విశేషమైన పండుగ. ఆనాడు త్రిమూర్తి స్వరూపుడైన సూర్యభగవానుడిని ఆరాధించడం వల్ల విశేషమైన ఫలితం కలుగుతుందని నమ్మకం. సూర్యోపాసన చేయదలచిన వాళ్లు.. షష్ఠి నాడు ఒకేపూట భోజనం చేయాలి. సప్తమి నాడు అరుణోదయానే ఏడు జిల్లేడు ఆకులు, ఏడు రాగి ఆకులను తల, హృదయం, భుజాలు, మెడ మీద ఉంచుకొని స్నానం చేస్తే మంచిదని పెద్దలు సూచించారు. సూర్యకిరణాల్లోని నిరోధకతను జిల్లేడు ఆకులు ఆకర్షిస్తాయి.ఆ శక్తిని శిరస్సులోని బ్రహ్మ రంధ్రం ద్వారా శరీరంలోకి ప్రసరింపజేసి నాడులను చైతన్యవంతం చేస్తాయని నమ్మకం. సూర్యా రాధనలో భాగంగా చిక్కుడు కాయలతో రథం చేసి, అందులో సూర్యుణ్ని ఆవాహనం చేసి షోడశ ఉపచారాలలో పూజించాలి. పాయసం, పొంగలి చేసి నివేదనగా



సమర్పించాలి. పాయసాన్ని చిక్కుడు ఆకుల్లో ఉంచి నివేదించడం ఆచారం. ఈ ప్రసాదాన్ని స్వీకరించడం వల్ల ఆ పత్రంలోని ఔషధ గుణాలు మనకు మేలు చేస్తాయని పెద్దలు ఈ సూచన చేశారు. రథ సప్తమి సందర్భంగా.. సూర్యుడితోపాటు సౌరమండలం అంతర్గతంగా ఉన్న దేవతలకు, పితృదేవతలకు అర్ఘ్య చేయడం వల్ల వారి అనుగ్రహం పొందే అవకాశం ఉంటుంది.

# కాంగ్రెస్ సర్కార్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది

## : జగదీశ్ రెడ్డి

**నల్లగొండ :** కాంగ్రెస్ సర్కార్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలిపారు. జల హక్కుల కోసం రేపు కేసీఆర్ హాజరయ్యే ఛలో నల్గొండ సభ ఏర్పాట్లను జగదీశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.
సంద్రంతో కాంగ్రెస్ లోపాయకారి ఒప్పందం చేసుకుంది. అందుకే రేవంత్ అప్పనంగా కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పారు. కాంగ్రెస్ అంటేనే మోసం..
నిండు సభలో అబద్ధాలు చెప్పడం కాంగ్రెస్‌కు అలవాటే. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు సాగర్ ప్రాజెక్టును ఆక్రమించడానికి ఏపీ వస్తే తామే తరిమేశాం అని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ సీఎం, మంత్రులు సాగర్ ప్రాజెక్టుకు ఎందుకు వెళ్లడం లేదు.? అక్కడ కేంద్ర బలగాలు ఎందుకు ఉన్నాయి..? అని ప్రశ్నిం చారు. కృష్ణా జలాల హక్కులపై బీఆర్ఎస్ పోరాటంతోనే కేఆర్ఎంబీకి అప్పగించలేదని కాంగ్రెస్ తీర్మానం చేసింది. కేసీఆర్ బయలుదేరారు అనగానే కాంగ్రెస్ వాళ్లకు వెన్నులో వణుకు పుట్టిం దన్నారు.ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల నుండి ప్రజలు, అన్నదాతలు సభకు భారీగా హాజరు కానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలై ందన్నారు జగదీష్ రెడ్డి. సభ చరిత్రలో నికిచిపోయేలా ఉంటుందన్నారు.



అన్నదాతలు పార్టీలకు అతీతంగా తరలి వస్తున్నారుఇది రైతు గర్జన సభ అని అన్నారు. రైతులు పిడికిలి బిగిస్తే ఎంత పెద్ద పార్టీ అయినా భస్మం అవుతుందన్నారు. తమ కళ్ల ముందే నీళ్లు పోతుంటే రైతులు తట్టుకోలేక పోతున్నారని చెప్పారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు కేసీఆర్ సభకు వస్తున్నట్లు తెలిపారు జగదీష్ రెడ్డి.

# వరికి మొగి పురుగు రైతన్నకు దిగులు

**కరీంనగర్ :** జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, శంకర పట్నం, మానకొండూర్ మండలాల్లో సీడ్ వరి ఉత్పత్తి చేస్తుండగా, హుజూరాబాద్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని ఈ పురుగు ప్రభావం ఎక్కువగా ఉన్నట్టు గుర్తిం చారు. ఇటు గంగాధర, రామడుగు, తిమ్మాపూర్, గన్నేరు వరం మండలాల్లోనూ నిర్ధారించారు. ఇలానే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పరిశీలిస్తూ.. రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మొగి పురుగు నివారణకు సూచనలు చేస్తూ.. తీసుకోవాల్సిన జాగ్ర త్తలను వివరిస్తున్నారు. ఈ సారి మొగిపురుగు ప్రభావ తోపాటు జింక్ లోపం, సల్ఫైడ్ ప్రభావం కూడా కనిపిస్తున్నట్టు పొలాస శాస్త్ర వేత్త డాక్ట ర్ ఎం బలరాం, కేవీకే శాస్త్ర వేత్త శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.ఇవీ లక్షణాలుఆలస్యంగా లేదా నారు ముదిరిన తర్వాత నాట్లు వేయడం, సాధారణంగా రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదు కావడం, సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే తక్కువగా ఉండడం, నత్రజని తక్కువగా వాడడం, కాండం బల హీనం కావడం లాంటి కారణాలతో మొగి పురుగు వ్యాపిస్తున్నది. నారుమడిలో ఆశిస్తే మొక్కల పిల కలు ఎండి చని పోతాయి. ప్రారంభం నుంచి చిరుపొట్ట దశలో ఆశిస్తే ఈనిన తర్వాత తెల్ల కంకులు బయటకు వస్తాయి.నాట్లు వేసిన పది పన్నెండు రోజుల్లో ఆశిస్తే.. పొలాలు మాడి పోతాయి. పురుగు లార్వా దశలో ఉన్నపుడే కాండం తొలుస్తూ పంటకు ఎక్కువ నష్టం చేస్తుంది. రెక్కలు వచ్చిన తర్వాత తన సంతానాన్ని ఉధృతం చేసేందుకు చుట్టు పక్కల వరి పంటను ఆశిస్తుంది. దీనికి తోడు జింక్ లోపం, సల్ఫైడ్ దుష్ప్ర భావంతోనూ వరికి నష్టం వాటిల్లుతున్నది. రైతులు పంట మార్పిడి పాటించక పోవడం,



ప్రతి సీజన్‌లో వరినే సాగు చేయడం వల్ల ఈ లోపాలు ఏర్పడుతున్నట్లు వ్యవసాయ శాస్త్ర వేత్తలు చెబుతున్నారు.నివారణ చర్యలుప్రస్తుతం చాలాచోట్ల వరి పొలాలు పిలక దశలో ఉన్నాయి. ఈ సమయంలో మొగి పురుగు ఉధృతిని నివారి ంచేందుకు ప్రతి ఎకరాకూ 3 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి. అందులో వారానికి బుట్టకు 25-30 పురుగులు పడినప్పుడు తప్పని సరిగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఈ దశలో ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 10 కిలోలు లేదంటే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు 8 కిలోలు, లేదంటే క్లోరాన్ట్రోనిలిప్రోలు 4జీ గుళికలు 4 కిలోలు 20 నుంచి 25 కిలోల ఇసుకలో కలిపి బురద పదనులో వేసుకోవాలి.మొగి పురుగు నివారణకు సిఫారసు చేయబడని ఏ ఇతర 10జీ లేదా సేంద్రియ గుళికలు (గంట గోళీలు) యూరియాతో కలిపి వేయడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని రైతులు గమనించాలి. ఒక వేళ వరి పంట చిరుపొట్ట దశలో రెక్కల పురుగు ఉధృతిని గమనిస్తే కార్టాప్ హైడ్రోక్లోరైడ్, 50 శాతం ఎస్పీ 2 గ్రాములు, (ఎకరాకు 400 మిల్లీ లీటర్లు ) లేదంటే క్లోరాన్ట్రోనిలిప్రోలు 0.3 మిల్లీ గ్రాములు (ఎకరాకు 60 మిల్లీ లీటర్లు) లేదంటే ఐసోసైక్లోసిరం 0.6 మిల్లీ లీటర్లు (ఎకరాకు 120 మిల్లీ లీటర్లు) ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.జింక్ లోపం ఉంటే..జింకు ధాతులోపంతో పొలాలు పాలిపోతున్నట్టు గుర్తించిన అధికారులు, నివారణ చర్యలను వివరిస్తున్నారు. ప్రతి యాసంగి సీజన్‌లో రైతులు ఆఖరి దమ్ములో ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ వేసుకోవాలని సూచి స్తున్నారు. ప్రత్యామ్నాయంగా 10 కిలోల జింక్ సల్ఫేట్‌ను 200-250 కిలోల మాగిన పశువుల పేడ లేదంటే వర్మీ కంపోస్టు కలిపి 20 నుంచి 30 రోజుల పాటు గోనె సం చిలో ఉంచి మగ్గిన తర్వాత చివరి దుక్కిలో వేయాలని చెబు తున్నారు. పైరుపై జింక్ లోపం కనిపిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింకు సల్ఫేట్‌ను కలిపి 5 రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారీ చేసుకోవాలని, జింక్ సల్ఫేట్ ద్రావణంలో పురుగులు, తెగుళ్ల నివారణ మందులు కలుపవద్దని, చౌడు నేలల్లో పిచికారీ తప్పని సరిగా చేసుకోవాలని సూచి స్తున్నారు.సల్ఫైడ్ దుష్ప్రభావంసల్ఫైడ్ దుష్ప్రభావంతో వరి నేలల్లో, పంట మధ్య కాలంలో అక్కడక్కడ బాగా పెరిగిన పంట మొత్తం పసుపు వర్ణంలోకి మారిపోవడం, మడి బాగా మెత్తగా ఉండి కాలు చాలా లోతుగా దిగబడి పోతుంది. పొలంలో నడుస్తుంటే బుడగల రూపంలో గాలి బయటకు వస్తుంది. నేల నుంచి దుర్గంధం వాసన, మొక్కను వేర్లతో బయటకు వస్తుంది.

# అమ్మకాల ఒత్తిడితో స్టాక్ మార్కెట్లు డౌన్..!

## 523 పాయింట్లు తగ్గిన సెన్సెక్స్..!

**న్యూఢిల్లీ:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 523, నిఫ్టీ 166 పాయింట్లు పతనమైంది. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలకు తోడు సానుకూల ప్రభావం చూపే అంశాలు లేకపోవడం నష్టాలకు కారణమయ్యాయి. ఐటీ, ఫార్మా షేర్లను మినహాయించి అన్ని రంగాల్లో అమ్మకాల మధ్య సూచీలు నష్టాలను మూటగట్టుకున్నాయి. ఇవాళ ఉదయం సెన్సెక్స్ 71,722.31 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత బ్యాంకింగ్ సెక్టార్‌తో పాటు వివిధ రంగాల్లోని షేర్లు అమ్మకాలతో మార్కెట్‌కు ఒత్తిడికి గురైంది. ఒక దశలో 71,756.58 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 70,922.57 కనిష్ఠానికి చేరింది. చివరకు 523 పాయింట్ల నష్టంతో సెన్సెక్స్ 71,072.49 వద్ద స్థిరపడింది.నిఫ్టీ సైతం 166.45 పాయింట్లు పతనమై.. 21,616.05 వద్ద ముగిసింది. దాదాపు 791 షేర్లు పురోగమించగా.. 2618 షేర్లు పతన మయ్యాయి. 66 షేర్లు మాత్రం మారలేదు.
నిఫ్టీలో కోల్ ఇండియా, హీరో మోటోకార్ప్, బీపీసీఎల్, ఓఎన్‌టీసీ, ఎన్‌టీపీసీ టాప్ లూజర్స్‌గా నిలిచాయి. డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, అపోలో హాస్పిటల్స్, విప్రో, డివిస్ ల్యాబ్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే ఎఫ్ఎంసీజీ, సీఎస్‌యూ బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, రియల్టీ ఒక్కొక్కటి ఒకటి నుంచి నాలుగు శాతం చొప్పున క్షీణించాయి. హెల్త్‌కేర్, ఐటీ, సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్



2.6 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 3శాతం పడిపోయాయి.

# కమ్యూనికేషన్ టెక్నాలజీ కంపెనీలో లేఆఫ్స్

## : వేలాది ఉద్యోగులపై సిస్కో వేటు

**హైదరాబాద్ :**ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజాలు మాస్ లేఆఫ్స్‌కు తెగబడుతుండగా లేటెస్ట్‌గా అమెరికాకు చెందిన కమ్యూనికేషన్ టెక్నాలజీ కంపెనీ సిస్కో భారీగా కొలువుల కోతకు ప్రణాళికలు రూపొందిస్తోంది. పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తూ వ్యాపార పునర్వ్యవస్థీకరణకు పూనుకుంది. లేఆఫ్స్‌తో ఎంతమందిపై ఎఫెక్ట్ పడుతుందనే వివరాలను సిస్కో ఇప్పటివరకూ వెల్లడించలేదు.వచ్చే వారం నుంచి వేలాది మంది ఉద్యోగులపై సిస్కో వేటు వేయనుందని చెబుతున్నారు. ఫిబ్రవరి 14న కంపెనీ ఎర్నింగ్ కాల్ సందర్భంగా ఈ వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. సిస్కోలో ప్రపంచవ్యాప్తంగా 84,900 మంది పనిచేస్తుండగా కొలువుల కోతతో ఈ సంఖ్య భారీగా తగ్గనుంది.2022 నవంబర్‌లో దాదాపు 5 శాతం ఉద్యోగులను తొలగించనున్నట్టు కంపెనీ ప్రకటించడంతో ఈసారి లేఆఫ్స్ ఎలా ఉంటాయని టెకీల్లో గుబులు రేగుతోంది. ఇక ఇటీవల అమెజాన్, అల్ఫాబెట్, మైక్రోసాఫ్ట్ సహా పలు టెక్ కంపెనీలు లేఆఫ్స్ ప్రకటించాయి. ఇక స్నాప్‌చాట్ మాతృసంస్థ స్నాప్ వంటి స్టార్టప్‌లు సైతం కొలువుల కోతకు తెగబడ్డాయి. ఈ-కామర్స్ సైట్ ఈబే 1000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్టు ప్రకటించింది.




# మారుతి సుజుకి ఫ్లయింగ్ కార్స్..

# ఇంటిపైనే టేకాఫ్..

## ల్యాండింగ్..!

**న్యూఢిల్లీ:** రోజురోజుకు అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో స్మార్ట్ ఫోన్లు, టాబ్లెట్లు, కార్ల తయారీ తేలికవుతున్నది. ఇంతకు ముందు స్మార్ట్ ఫోన్లు, టాబ్లెట్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తయారు చేసిన సంస్థలు కార్ల తయారీలో అడుగు పెట్టాయి. ఆ క్రమం లోనే దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ 'మారుతి సుజుకి కీలక నిర్ణయం తీసుకున్నది. జపాన్ పేరెంట్ సంస్థ సుజుకితో కలిసి 'ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్లు' డెవలప్ చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నది. ఈ 'ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్'లో పైలట్‌తోపాటు ముగ్గురు ప్రయాణికులు ప్రయాణం చేయొచ్చు. డ్రోన్ల కంటే పెద్ద గా, సంప్రదాయ హెలికాప్టర్ల కంటే చిన్నగా ఈ 'ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్'లు ఉంటాయి. సంప్రదాయ హెలికాప్టర్ కంటే సగం తక్కువ బరువు అంటే 1.4టన్నుల బరువు ఉం టుందీ ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్. తక్కువ బరువు ఉండటం వల్ల ఇండ్ల పైకప్పు మీద వీటిని టేకాఫ్, ల్యాండింగ్ చేయొచ్చు.కస్టమర్లకు




న్యూ మొబి లిటీ సొల్యూషన్స్ అందించడమే లక్ష్యంగా మారుతి సుజుకి ఈ 'ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్' రూపొందించే పనిలో పడింది. తొలుత జపాన్, అటుపై అమెరికా, భారత్ మార్కెట్లోకి ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్'లను విస్తరి ంచాలని లక్ష్యంగా పెట్టు కున్నది. రోడ్డు మార్గంలో ఉబెర్, ఓలా క్యాబ్ సర్వీసుల మాదిరిగానే మారుతి సుజుకి 'ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్'లు ఎయిర్ టాక్సీలుగా వినియోగిస్తారు. ఈ ప్రక్రియ విజయవంతమైతే ప్రజా రవాణాలో విప్లవాత్మక మార్పులు వస్తాయని భావిస్తున్నారు.భారత్ మార్కెట్లోకి ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్'లు తేవడంతోపాటు తక్కువ తయారీ ఖర్చుతో భారత్ లోనే వీటిని తయారు చేయడానికి ఆసక్తి చూపుతున్నది. భారత్‌లో వినియోగానికి గల అవకాశాలు, వాస్త విక పరిస్థితులను అధ్యయనం చేసేందుకు అనుమ తిం చాలని కోరుతూ విమానయాన రంగ నియంత్రణ సంస్థ 'డీజీసీ ఏ'తో సంప్రదిస్తున్నట్లు సుజుకి మోటార్ గ్లోబల్ ఆటోమొబైల్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ మేనేజర్ కెంటో ఒగురా చెప్పా రు. మారుతి సుజుకి తన ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్'కు 'స్కై డ్రైవ్' అని పేరు పెట్టనున్నది. 12 యూనిట్ల మోటార్లు, రూట ర్లతో 2025-ఒసాక ఎక్స్ పోలో వీటిని ప్రదర్శించనున్నది. తొలుత జపాన్, అమెరికాలో విక్రయించనున్నది. కానీ మేక్ ఇన్ ఇండియా' ఇన్సియేటివ్‌లో భాగంగా భారత్'కు ఈ ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్ తయారీ టెక్నాలజీని తీసుకు రానున్నది.

ఈ ఎల క్ట్రిక్ ఎయిర్ కాప్టర్ విద్యుద్ధీకరించడంతో అందులో వినియోగించే విడి భా గాలు గణనీయంగా తగ్గుతాయి. తయారీ ఖర్చు, నిర్వ హణ ఖర్చు కూడా తగ్గుతుందని ఓ ఆంగ్లదినపత్రిక ఒక వార్తా కథనం ప్రచురించింది.

# పాకిస్థాన్‌లో అధికారం ఎవరిదో?

## పొత్తుకై నవాజ్, బిలావల్ భుట్టో చర్చలు

**పాకిస్థాన్ :**పాకిస్థాన్‌లో సార్వత్రిక ఎన్నికల తరువాత ఓట్ల లెక్కింపు పూర్తయింది. ఏ పార్టీ కూడా మ్యాజిక్ ఫిగర్ 134, అంటే మెజారిటీని సాధించలేకపోయింది. నాలుగు రోజులు గడుస్తున్నా ఎన్నికల సంఘం ఇంకా అధికారికంగా ఫలితాలను ప్రకటించలేదు. కాగా సంకీర్ణ ప్రభుత్వం కోసం వివిధ పార్టీల నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.నవాజ్ షరీఫ్ పార్టీ అధ్యక్షుడు షాబాజ్ షరీఫ్ ఆదివారం రాత్రి పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ నాయకుడు ఆసిఫ్ అలీ జర్దారీ, అతని కుమారుడు బిలావల్ భట్టోను కలిశారు. అనంతరం పీపీపీ సోమవారం జరిగే తమ పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకు ంటామని ప్రకటించింది. ప్రధాని పదవి కావాలని భుట్టో డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం.మరోవైపు ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పీటీఐ కూడా ప్రయత్నాలు మొదలు పెట్టింది.
పీటీఐ గుర్తును కోర్టు బ్యాన్ చేయడంతో ఆ పార్టీ



మద్దతుదారులతంతా ఇండిపెండెంట్లుగా పోటీ చేశారు. అత్యధికంగా 101 స్థానాల్లో గెలుపొందారు. ప్రజా తీర్పును గౌరవించి తమ పార్టీనే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని పీటీఐ కోరుతున్నది. కానీ.. ఇది సాధ్యమయ్యేలా లేదు. ఇండిపెండెంట్లుగా గెలిచన అభ్యర్థులంతా తిరిగి పీటీఐలో చేరి అంతర్గత ఎన్నికలు నిర్వహించుకొని తిరిగి పార్టీ గుర్తు(క్రికెట్‌బ్యాట్)ను పొందాలి.ఈలోగా 54 సీట్లు గెలిచిన పీపీపీ ఇతర చిన్నపార్టీలతో కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నది. 75 సీట్లు గెలిచిన నవాజ్ షరీఫ్ పార్టీ పీఎంఎల్-ఎన్ కూడా సర్కారు ఏర్పాటుకు మంతనాలు చేస్తున్నది. పీపీపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నది. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో మొత్తం 336 సీట్లు ఉన్నాయి. వీటిలో 265 స్థానాలకు ఎన్నికలు జరిగాయి.

ఒక స్థానానికి ఫలితాలు ప్రకటించలేదు. మిగిలిన 70 సీట్లు రిజర్వ్ చేయబడ్డాయి. ఇవి నామినేటెడ్ సీట్లు. మహిళలను, మతపరమైన మైనారిటీలను నామినేట్ చేస్తారు.

# అమెజాన్ మెగా ఎలక్ట్రానిక్స్ సేల్స్ షురూ

## : స్మార్ట్‌వాచ్‌లు, ల్యాప్‌టాప్స్‌పై హాట్ డీల్స్

**న్యూఢిల్లీ:** అమెజాన్ మెగా ఎలక్ట్రానిక్స్ సేల్ ఫిబ్రవరి 12న ప్రారంభమై ఫిబ్రవరి 19 వరకూ కొనసాగుతుంది. సేల్‌లో భాగంగా ఈ-కామర్స్ సైట్ పలు స్మార్ట్ వాచ్‌లు, హెడ్‌ఫోన్స్, ల్యాప్‌టాప్స్ సహా పలు ఉత్పత్తులపై 80 శాతం వరకూ డిస్కౌంట్స్‌ను ఆఫర్ చేస్తోం ది.ఇక ఎస్ బీఐ కార్డులు, ఈఎంఐ లావాదేవీలపై కస్టమర్లు అదనంగా పది శాతం ఇన్‌స్టంట్ డిస్కౌ ంట్ పొందే వెసులుబాటు ఉంది. ఈ అమేజింగ్ ఆఫర్స్‌తో మీరు కోరుకునే గాడ్జెట్స్‌ను తక్కువ ధరకు పొందడమే కాకుండా మీ ఆత్మీయులకూ గిఫ్ట్‌గా అందించవచ్చు అమే జ్‌ఫిట్ యాక్టివ్ స్మార్ట్‌వాచ్ అమెజాన్ మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ సేల్‌లో ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది.ఏఐ ఫిట్‌నెస్ కోచింగ్, జీపీఎస్ ట్రాకింగ్, బ్లూటూత్ కాలింగ్ వంటి హాట్ ఫీచర్లతో పాటు హెల్త్, కనెక్టివిటీలోనూ ఈ వాచ్ అడ్వాన్స్ ఫీచర్లను కలిగిఉంది. సేల్‌లో భాగంగా రూ. 12,999 విలువైన ఈ స్మార్ట్‌వాచ్‌ను భారీ డిస్కౌంట్ ధరకు కొనుగోలు చేయవచ్చు. ఇక బోట్ వేవ్ సిగ్మా స్మార్ట్‌వాచ్, బోట్ ఇయర్‌పాడ్స్, డెల్ 14 ల్యాప్‌టాప్ సహా పలు ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై ఆకర్షణీయ డిస్కౌంట్లను ఆఫర్ చేస్తున్నారు.



# క్యారెట్ సలాడ్‌తో మెరిసే చర్మం సొంతం

**హైదరాబాద్ :**వయసు పెరిగే కొద్దీ చర్మం సాగడం, చర్మంపై ముడతలు వంటివి సహజం. అయితే ఏజింగ్‌ను ఆలస్యం చేస్తూ చర్మం నిగారింపుతో ఉండేలా చూసుకోవాలంటే తాజా పండ్లు, కూరగాయల వంటి ఆరోగ్యకర ఆహారంతో సాధ్యమని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఇక క్యారట్‌తో చర్మ సౌందర్యం ఇనుమడిస్తుందని, ఎర్రని క్యారెట్లలో రుచితో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. విటమిన్ ఏ (రెటినాల్) అధికంగా ఉండటంతో క్యారెట్లు చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయి.క్యారెట్‌లో ఉండే రెటినాల్ చర్మ కణాల ఉత్పత్తి ప్రేరేపించడంతో పాటు కొలాజెన్ ఉత్పత్తికి ఉపకరిస్తుందని దీంతో చర్మంపై ముడతలు వంటి వృద్ధాప్య ఛాయలు దరిచేరవని క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ పేర్కొంది. బీటా కరోటిన్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా విటమిన్ ఏను పొందవచ్చని ఎన్‌హెచ్ ఎస్ యూకే తెలిపింది.బీటా కరోటిన్‌ను మన శరీరం రెటినాల్‌గా మార్చుకుంటుంది. క్యారెట్లలో బీటా కరోటిన్ అధికంగా ఉం టుంది. ఇక క్యారెట్లను ఎలా తీసుకుంటే ఆరోగ్యకర ప్రయోజనాలు అందుతాయనేది న్యూట్రిషనిస్ట్ పూజ బొహ్రా ఇన్‌స్టా పోస్ట్‌లో వివరించారు. రెడ్ క్యారెట్ సలాడ్ తయా రుచేసుకుని తాగడం ద్వారా మెరిసే చర్మాన్ని సొంతం చేసుకోవచ్చని ఆమె తెలి పా రు.ఇక క్యారెట్ సలాడ్ తయారుచేసే విధానాన్ని పూజ ఇన్‌స్టా వీడియోలో వివరిం చారు. క్యారెట్స్‌లోని రెటినాల్‌తో మెరిసే చర్మం సొంతమవుతందని, కొబ్బరి నూనె గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని, సీ సాల్ట్ నువ్వుల్లో పుష్కలంగా యాంటీ ఆక్సి డెం ట్స్ ఉంటాయని ఆమె చెప్పుకొచ్చారు. వెనిగర్ జీర్ణక్రియ సాఫీగా సాగుతుందని పూజ వివరించారు.



## రాష్ట్రవ్యాప్తంగా భారీగా జడ్పీ సీఈవోలు

# డీపీవోల బదిలీ

**హైదరాబాద్ :**తెలంగాణలో ప్రభుత్వ అధికారుల బది లీల కొనసాగుతున్నది. ఇప్పటికే డిప్యూ టీ కలెక్టర్లు, తహసీల్దార్లు, ఎంపీ డీవో లను బదిలీ చేసిన ప్రభుత్వం తా జాగా పంచా యతీ రాజ్‌శాఖలోని అధి కారు లను బదిలీ చేసింది. పంచా యతీ రాజ్‌శాఖలో పని చేస్తున్న 105 మంది అధికారులను బదిలీ చేస్తూ పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కు మార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారుల్లో జడ్పీ సీఈ వోలు, డెప్యూటీ సీఈవోలతో పాటు జిల్లా పంచాయతీ అధికారులను బదిలీ అయ్యా ్యరు.సొంత జిల్లాల్లో పని చేస్తున్న వారితో పాటు మూడేళ్లకుపైగా ఒకేచోట పని చేస్తున్న ఉద్యో గులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది.
లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈసీ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వం అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఇదిలా ఉండగా.. పంచాయతీరాజ్‌శాఖతో పాటు ఎక్సైజ్ శాఖ అధికారులను సైతం ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. రాష్ట్ర వ్యాప్తంగా 14 మంది జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులను బదిలీ చేస్తూ ఎక్సైజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్ శర్మ ఆదేశాలు జారీ చేశారు.




# పెట్రోల్ అయిపోవడంతో నడవాలని కోరాడు..

## తిరస్కరించడంతో అలానే తోసుకెళ్లిన బైక్ రైడర్



**హైదరాబాద్ :**తమ గమ్యస్థానాలను త్వరగా చేరుకోవడానికి, కార్యాలయాలకు సమయానికి చేరుకోవడానికి చాలా మంది బైక్ ట్యాక్సీని ఆశ్రయిస్తుంటారు. ఎందుకంటే బైక్‌పై వెళ్తే.. వీలైనంత త్వరగా తాము చేరాల్సిన ప్రదేశానికి చేరుకోవచ్చని. అంతేకాకుండా ట్రాఫిక్ నుంచి తప్పిం చుకో వచ్చనే ఉద్దేశంతో బైక్ ట్యాక్సీని చాలా మంది ఆశ్రయిస్తుంటారు. అయితే ఓ వాహనదారుడికి వింత అనుభవం ఎదురైంది.ఎట్రోల్ అయిపోయింది కాస్త బంక్ దాకా నడవాలని సదరు ప్రయాణికుడిని కోరగా, అందుకు తిరస్కరించాడు. దీంతో ఆ బైక్ వాలా.. కస్టమర్‌ను అలాగే కూర్చోబెట్టుకుని బండిని తోసుకుంటూ పెట్రోల్ బంక్ దాకా వెళ్లాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఈ ఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకున్నట్లు తెలిసింది.బైక్ ట్యాక్సీ బుక్ చేసుకున్న ప్రయాణికుడి తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. కనీసం ఆ డ్రైవర్‌పై సానుభూతి కూడా చూపలేకపోయాడని ధ్వజమెత్తుతున్నారు. మరి ఇంత మూర?ంగా ప్రవర్తిస్తారా? అంటూ ఫైర్ అవుతున్నారు నెటిజన్లు.

# ఉస్మానియా ఆస్పత్రిలో అండర్ ట్రయల్ ఖైదీ మృతి

**హైదరాబాద్ :** చంచల్‌గూడ సెంట్రల్ జైల్లో అండర్ ట్రయల్ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్న ముడావత్ జాను(36) ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవా రుజాము న మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దరాప్తు చేపట్టారు.ముడావత్ జాన్‌ను ఓ దొంగతనం కేసులో రాజేంద్రనగర్ పోలీ సులు ఫిబ్రవరి 6వ తేదీన అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.
చంచల్‌గూడ జైల్లో ఉన్న జాన్ ఆదివారం రాత్రి అస్వస్థతకు గురయ్యాడు. దీంతో అతన్ని అదే రాత్రి ఉసా ్మని యా ఆస్పత్రికి తరలించారు.



# ఢిల్లీలో సెక్షన్ 144 విధింపు..

## భారీ సమూహాలపై నిషేధం

**న్యూఢిల్లీ:** కనీస మద్దతు ధరపై చట్టాన్ని రూపొందించాలని కోరుతూ రైతులు ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీలో సెక్షన్ 144వ సెక్షన్ విధించినట్లు పోలీసు కమీషనర్ సంజయ్ అరోరా తెలిపారు. ఫిబ్రవరి 13వ తేదీన రైతు సంఘాలు ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి. మార్చి 12వ తేదీ వరకు కూడా భారీ జనసమూహాన్ని నిషేధించారు. ఎక్కువ సంఖ్యలో జనం గుమ్మికూడరాదు అని పోలీసు ఆఫీసర్ ఆరోరా తెలిపారు.దేశవ్యాప్తంగా 200 రైతు సంఘాలు, సుమారు 20వేల మంది రైతులు ఢిల్లీపై దండయాత్ర చేయనున్నారు. కమీషనర్ సంజయ్ అరోరా ఇచ్చిన ఆదేశాల్లో ట్రాక్టర్లపై కూడా నిషేధం విధించారు. పిస్తోళ్లు, మండే సామాగ్రిని కూడా పట్టుకెళ్లరాదు. ఇటుకలు, రాళ్లను కూడా తీసుకువెళ్లరాదు. పెట్రోల్ క్యాన్లు, సోడా బాటిళ్లపైన కూడా నిషేధం విధించారు.లౌడ్ స్పీకర్లను కూడా బ్యాన్ చేస్తున్నట్లు ఆరోరా తన ప్రకటనలో తెలిపారు. ఎవరైనా ఆదేశాలను ఉల్లంఘిస్తే, వారిని అరెస్టు చేయనున్నట్లు తెలిపారు. సింగు, ఘాజిపుర్, టిక్రి బోర్డర్ల వద్ద ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. నగరానికి అన్ని వైపుల ఉన్న బోర్డర్‌లను కట్టుదిట్టం చేశారు.



## వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# అతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం

**హైదరాబాద్ :**కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు విద్యానగర్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 2023-24 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ సుకన్య పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులను ఫిబ్రవరి 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తమ కళాశాల ఆఫీసులో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. అర్హులైన అభ్యర్థులకు 17వ తేదీన ఉదయం 11 గంటలకు కాలేజీ ప్రాంగణంలోనే ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. పొలిటికల్ సైన్స్-1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-1 మొత్తం కలిపి రెండు పోస్టులు ఉన్నట్లు పేర్కొన్నారు.అభ్యర్థులకు పీజీలో మినిమం 55 శాతం మార్కులు (50 శాతం ఎస్సీ/ఎస్టీలకు) వచ్చి ఉండాలి. సంబంధిత సబ్జెక్టులో పీహెచ్‌డీ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. పీహెచ్‌డీ అభ్యర్థులు లేని పక్షంలో నెట్/సెట్ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
వీరు కూడా లేని పక్షంలో పీజీ అభ్యర్థులను ఎంపిక చేస్తారు. బోధనానుభవం కలిగిన వారికి వెయిటేజి ఇస్తారు. వీరు తమ సర్వీస్ సర్టిఫికెట్ సమర్పించాలి. అయితే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.



# గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతికి సంతాపం తెలిపిన అటవీశాఖ మంత్రి

**హైదరాబాద్ :**మహదేవ్‌పూర్ అటవీ ప్రాంతంలో వేటగాళ్లు వన్యప్రాణులను బిగించిన కరెంటు తీగలు తగిలి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మృతిపై అటవీశాఖ మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూంబింగ్ ఆపరేషన్ చేస్తుండగా సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రవీణ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు.ఈ సంఘటనకు సంబంధించి సమగ్ర వివరాలు సమర్పించాలని చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఎంసీ పర్గెయిన్‌ను మంత్రి ఆదేశించారు. జంతువులను వేటాడేందుకు వేటగాళ్లు విద్యుత్ తీగలు అమర్చేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల వివరాలను సేకరించి గ్రేహౌండ్స్‌తో పాటు స్థానిక పోలీసు అధికారులకు అందించాలని మంత్రి సూచించారు.
తద్వారా ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. వన్యప్రాణులను వేటాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.



# 'చలో నల్లగొండ'కు చకచకా ఏర్పాట్లు

**నల్లగొండ :** కృష్ణానదీ ప్రాజెక్టుల పట్ల కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం ధోరణిపై బీఆర్ఎస్ పోరుబాటకు సిద్ధమైంది. కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతను నిరసిస్తూ నల్లగొండ వేదికగా సమరశంఖం పూరించనుంది. ఈ నెల 13న చలో నల్లగొండ పేరుతో భారీ బహిరంగసభకు సన్నద్ధమవుతున్నది. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరు కానుండడంతో పార్టీ యావత్ రంగంలోకి దిగింది. సభా ప్రాధాన్యతను వివరిస్తూ పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశాలు నిర్వహించింది.కృష్ణానది ప్రాజెక్టులపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అధికారాలను కేంద్రం పరిధిలోని కేఆర్ఎంబీకి అప్పగిస్తూ కాంగ్రెస్ సర్కార్ చేసిన నిర్వాకంపై ఆగ్రహం వ్యక్తం అవుతున్నది. ముఖ్యంగా కృష్ణా పరీవాహక ప్రాంత రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ప్రాజెక్టుల నిర్వహణ రాష్ట్ర పరిధిలో ఉండడం వల్ల తెలంగాణ వచ్చాక కృష్ణాజలాల్లో నీటి వాటాను నిక్కచ్చిగా అప్పటి కేసీఆర్ సర్కార్ వాడుకోగలిగింది. దీంతో గత పదేండ్లల్లో మొత్తం 18 పంటకాలలకు సాగునీరును సమృద్ధిగా ఇవ్వగలిగింది.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో ఇక ముందు ఆ పరిస్థితి ఉండదు. దాంతో సాగునీటికే కాకుండా తాగునీటి అవసరాలకు కూడా ఇబ్బందులు తప్పవని ఇంజినీరింగ్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్లనే కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతను బీఆర్ఎస్ వెలుగులోకి తెచ్చి ప్రజలను చైతన్యం చేసే దిశగా కార్యాచరణ చేపట్టింది.
అందులోభాగంగా మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంగా చలో నల్లగొండ పేరుతో బహిరంగ సభకు సిద్ధమైంది.ముమ్మరంగా సభా ఏర్పాట్లుచలో నల్లగొండ బహిరంగ సభకు పట్టణ శివారులోని నార్కట్‌పల్లి-అద్దంకి హైవేకు నుకుని మర్రిగూడ బైపాస్‌లో విశాలమైన స్థలంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో సభా నిర్వహణకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే సభా ప్రధాన వేదిక, కళాకారుల వేదిక నిర్మాణం పూర్తి కావస్తుండగా గ్యాలరీల నిర్మాణం, బారీ కేడింగ్, పార్కింగ్ స్థలాలను సిద్ధం చేయడం లాంటి పనులన్నీ చకచకా సాగిపోతున్నాయి.మరోవైపు సభకు విస్తృత ప్రచారం కల్పిస్తూ ప్రజలను కదిలించేందుకు బీఆర్ఎస్ పార్టీ యావత్తు రంగంలోకి దిగింది. కృష్ణానదీ పరీవాహక ప్రాంతాలపై నల్లగొండ,
మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలతో పాటు తాగునీటిపై ఆధారపడిన రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కూడా ప్రజలు తరలిరావచ్చని భావిస్తున్నారు. ఈ మేరకు పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశాల నిర్వహణ పూర్తైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడ చూసిన చలో నల్లగొండ సభపై ప్రముఖంగా చర్చ సాగుతున్నది. రేపు సాయంత్రం 4గంటలకు సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం చెబుతారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.నాటి కష్టాలను గుర్తుకు తెచ్చుకుంటూ సమైక్య పాలనలో సాగర్ ఎడమకాల్వకు, ఏఎంఆర్పీ ఆయకట్టు రైతాంగం పడిన ఇబ్బందులు చలో నల్లగొండ సభ సందర్భంగా మరోసారి చర్చనీయాంశమైంది. అప్పట్లో ఎడమకాల్వను ప్రయోజనాలను పక్కన పెట్టి కుడికాల్వ ద్వారా ఒకవైపు పవర్ జనరేషన్ ద్వారా



కృష్ణా డెల్టాకు మరోవైపు జలదోపిడీని గుర్తుకు తెచ్చు కుంటున్నారు. ఎడమకాల్వతో పాటు తాగునీటి అవసరాలకు సైతం ఇక్కట్లు పడిన సందర్భాలు ఎన్నో ఉండేవని, లిఫ్టుల నిర్వహణను సైతం గాలికి వదిలేశారని రైతులే చర్చించుకుంటున్నారు. పంటలు పండకపోయినా నీటి తీరువా వసూలు చేసిన తీరు, మేజర్లకు మీటర్లు పెట్టేందుకు చేసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. అందుకే 2004 ఆగస్టులోనే ఉద్యమ నేతగా కేసీఆర్ కృష్ణాజలాల్లో అన్యాయాలను నిలదీస్తూ కోదాడ నుంచి హాలియా వరకు చారిత్రాత్మక పాదయాత్రను చేపట్టారు.
అక్కడి నుంచి మొదలైన కేసీఆర్ పోరాటం రాష్ట్రం సాధించుకునే వరకూ ప్రతి సందర్భంలోనూ కొనసాగింది. ఇక రాష్ట్ర సాధన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా కృష్ణాజలాల్లో రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించారు.
అందులో భాగంగా ఈ ప్రాజెక్టులపై తెలంగాణ రాష్ట్ర హక్కులను వినియోగించుకుంటూ కృష్ణాజలాలను సమృద్ధిగా వినియోగించారు. . ఇక జంట నగరాలకు తాగునీటి అవసరాలకు కూడా ఇబ్బందులు లేకుండా నిరంతరం సరఫరా చేయగలిగారు. సమైక్య పాలన నాటి ఇబ్బందులుస్వరాష్ట్రంలో కేసీఆర్ సర్కార్ ప్రయోజనాలు ఛలో నల్లగొండ సభ ద్వారా ప్రజల్లో చర్చకు దారితీశాయి. తిరిగి కాంగ్రెస్ పాలనలో పాత రోజులే వచ్చే ప్రమాదం పొంచి ఉందని ఆయకట్టు రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. అందుకే కేసీఆర్ పిలుపు మేరకు చలో నల్లగొండకు సభకు తరలివచ్చేందుకు రైతులు రెడీ అవుతున్నారు.

# కాంగ్రెస్‌కు మాజీ సీఎం గుడ్‌బై..

## బీజేపీలో చేరే అవకాశం



**ముంబై:** మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చౌహాన్.. కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ సీనియర్ నేత త్వరలో బీజేపీలో చేరనున్నట్లు కొన్ని వర్గాలు వెల్లడిస్తున్నాయి. మహారాష్ట్రలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఈమధ్యే మాజీ కేంద్ర మంత్రి మిలి ంద్ డియోరా ఆ పార్టీని వదిలేశారు. ఆయన శివసేన పార్టీలో చేరిన విషయం తెలిసిందే. మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌కు ఎమ్మెల్యే అశోక్ చౌహాన్ తన రాజీనామా పత్రాన్ని సమర్పి ంచినట్లు తెలుస్తోంది. ఢిల్లీలో జరిగే ఓ కార్యక్రమంలో ఆయన బీజేపీలో చేరే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోల్ పనితీరుపై చౌహాన్ అసంతృప్తితో ఉన్నారు.

# ఈ బామ్మ అందరికీ స్ఫూర్తిదాయకం..

## 95 ఏండ్ల వయసులో కారు డ్రైవింగ్



**హైదరాబాద్ :**ఈ బామ్మ అందరికీ స్ఫూర్తి దాయకం. 95 ఏండ్ల వయసులోనూ కారు డ్రైవింగ్ చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. వృద్ధురాలు కారు డ్రైవింగ్ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అంతేకాదు ఆ బామ్మకు ఉన్న కమిట్‌మెంట్‌కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. నాగలాండ్ మినిస్టర్ తేమ్‌జెన్ ఇమ్నా అలాంగ్ కూడా బామ్మ డ్రైవింగ్ స్కిల్స్‌కు ఫిదా అయిపోయారు.సుమిత్ నేగీ అనే ఇన్‌స్టాగ్రాం యూజర్ తన ఖాతాలో ఈ వీడియోను పోస్టు చేశారు. వృద్ధురాలు కారు డ్రైవింగ్ చేస్తుండగా, సుమిత్ నేగీ వీడియో చిత్రీకరించాడు. మా అమ్మమ్మ కారు డ్రైవింగ్ చేయడం ఇదే తొలిసారి అని అతను పేర్కొన్నాడు. అమ్మమ్మకు డ్రైవింగ్ మీద భలే ఆసక్తి ఉందన్నాడు. వయసు అనేది కేవలం నంబర్ మాత్రమే అని చెప్పాడు.ఇక ఈ వీడియోను నాగలాండ్ మినిస్టర్ తేమ్‌జెన్ ఇమ్నా అలాంగ్ తన ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేశారు. 95 ఏండ్ల వయసులోనూ ఆవిడ కారు డ్రైవింగ్ అద్భుతంగా చేశారని ప్రశంసించారు. ఈ వీడియోను చూసిన తర్వాత ఏజ్ అనేది మ్యాటర్ కానే కాదు అనిపించిందన్నారు.

# తొలి స్మార్ట్‌వాచ్ వీడియోను షేర్ చేసిన

## కేంద్ర మంత్రి కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్



**హైదరాబాద్ :**ఆసక్తికరమైన ఓ పాత వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. 1982లో సీకో లాంఛ్ చేసిన తొలి స్మార్ట్‌వాచ్ వీడియోను ఆయన షేర్ చేయగా ఈ పోస్ట్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. చేతిలో ఇమిడే స్టోరేజ్ గాడ్జెట్‌గా పనిచేసే సీకో యూసీ-2000 వాచ్‌కు సంబంధించిన ఓ టీవీ షో వీడియోను కేంద్ర మంత్రి షేర్ చేశారు. అవసరానికి ఉద్దేశించిన టెక్నాలజీ కోసం అన్వేషణ అంటూ ఎక్స్‌లో ఈ వీడియోను పోస్ట్ చేస్తూ చంద్రశేఖర్ రాసుకొచ్చారు.1982లో తొలి స్మార్ట్‌వాచ్ నుంచి నేటి టెక్ అద్భుతాల వరకూ సాంకేతిక విప్లవ ప్రస్థానం రెట్రోటెక్ అని ఆయన ప్రస్తావించారు. ఇక సీకో తెలిపిన వివరాల ప్రకారం ఈ తరహా స్మార్ట్‌వాచ్ అప్పటికి ఇదే తొలి డివైజ్. ఈ వాచ్‌లో 2000 క్యారెక్టర్ల వరకూ మెమరి ఉండటంతో పాటు టెలిఫోన్ నెంబర్లు, చిరునామాలు స్టోర్ చేసుకునే వెసులుబాటు ఉంది.'ఒక నెలరోజుల షెడ్యూల్‌ను ఇందులో పొందుపరచవచ్చు. సీకో రిస్ట్ కంప్యూటర్ మినీ సమాచారం డివైజ్‌ల ఆరంభానికి నాందిగా మారింది. ఇక ఈ వీడియోను షేర్ చేసినప్పటి నుంచి ఇప్పటివరకూ ఏడు వేలకు పైగా వ్యూస్ రాగా, 450 మందికిపైగా యూజర్లు రియాక్టయ్యారు.

# మనీష్ సిసోడియాకు మూడురోజులు బెయిల్..!




**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు దాదాపు ఏడాది తర్వాత ఊరట కలిగింది. మూడు రోజుల పాటు జైలు నుంచి బయటకు రానున్నారు. మేనకోడలి పెళ్లికి హాజర య్యేందుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఆయనకు బెయిల్‌ను ఇచ్చింది. వివాహ వేడుకకు హాజర య్యేందుకు లక్నో వెళ్లాల్సి ఉండగా.. ఈ నెల 13 నుంచి 15 వరకు బెయిల్‌ను మంజూరు చేసింది. అయితే, బెయిల్ పిటిషన్‌పై వ్యతిరేకంగా వాదనలు వినిపించినా.. కోర్టు బెయిల్‌ను ఇచ్చింది.ఇంతకు ముందు ఆయనకు వారాని ఒకరోజు అనారోగ్యంతో బాధపడుతున్న భార్యను కలిసేందుకు అవకాశం కల్పించింది. ఆయన భార్య సీమా సిసోడియా గత 23 సంవత్సరాలుగా న్యూరో సంబంధిత వ్యాధి మల్టిపుల్ స్క్లెరోసిస్‌తో బాధపడుతున్నారు. ఇది ఆటో ఇమ్యూన్ వ్యాధి. దాంతో క్రమంగా శరీరంపై నియంత్రణ కోల్పోతుంది.
మనీష్ సిసో డియా అరెస్టు తర్వాత సీమా సిసోడియా ఇంట్లో ఒంటరిగా ఉండడం, ఒత్తిడి కారణంగా ఆమె ఆరోగ్యం దెబ్బతిన్నది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మనీష్ సిసోడియాను ఫిబ్రవరి 26న సీబీఐ అరెస్టు చేసింది. అప్పటి నుంచి ఆయన జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు. ఆ తర్వాత సీబీఐ ఎఫ్ఐఆర్‌పై ఈడీ మార్చి 9న మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేసింది. ఫిబ్రవరి 28న ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు.

## కుటుంబసమేతంగా రామ్‌లల్లాను

# దర్శించుకున్న ఢిల్లీ, పంజాబ్ సీఎంలు



**అయోధ్య:** ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ సింగ్ ఇవాళ కుటుంబ సమేతంగా అయోధ్య శ్రీరాముడిని దర్శించుకున్నారు. తల్లితండ్రులు, భార్యతో కలిసి కొత్తగా కొలువైన రామ్‌లల్లాను దర్శించుకున్నట్లు కేజ్రీవాల్ తన ట్వీట్‌లో తెలిపారు. ఇవాళ అయోధ్యకు చేరుకున్న రాముడి దివ్యదర్శనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. పంజాబ్ సీఎం భగవంత్ మాన్ కూడా తన కుటుంబంతో రాముడిని దర్శించుకున్నట్లు కేజ్రీ తెలిపారు. దర్శనం తర్వాత కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడారు.
చెప్పలేనటువంటి అనుభూతికి లోనైనట్లు ఆయన వెల్లడించారు. మనస్సు ప్రశాంతంగా మారినట్లు చెప్పారు. ప్రతి రోజూ లక్షల సంఖ్యలో భక్తులు వస్తుంటారని, వారిలో ఉన్న ప్రేమ, భక్తిని చూస్తుంటే మనస్సుకు సంతోషం వేస్తోందన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రామ్‌లల్లాను ప్రార్థించినట్లు కేజ్రీ తెలిపారు.

## స్పిన్ దిగ్గజాలు సైతం అవాక్కయ్యేలా..

### 'బాల్ ఆఫ్ ది సెంచరీ'.. వీడియో



క్రికెట్‌లో కొందరు బౌలర్లు నమ్మశక్యంకాని బంతులతో వార్తల్లో నిలుస్తుంటారు. స్పిన్ దిగ్గజం దివంగత షేన్ వార్న్ తన కెరీర్‌లో ఎన్నోసార్లు అద్భుతమైన డెలివరీలతో బ్యాటర్లను బోల్తా కొట్టించారు. 1993లో ఓల్డ్ ట్రఫోర్డ్‌లో జరిగిన టెస్టులో ఇంగ్లండ్ ఆటగాడు మైక్ గాటింగ్‌ను వార్న్ లైఫ్ టైమ్ డెలివరీతో బౌల్డ్ చేశాడు. తాజాగా ఒక లెగ్ స్పిన్నర్ అచ్చం అదే చేశాడు.కువైట్ జెర్సీ వేసుకున్న ఆ స్పిన్నర్ .. మురళీధరన్ భారత స్పిన్ దిగ్గజం హర్భజన్ సింగ్ బౌలింగ్ యాక్షన్‌ను పిస్తూ బంతిని సంధించాడు. ఫుల్ టాస్ పడిన ఆ బంతి ఆమాంత టర్న్ అయి వికెట్లను గిరాటేసింది.దాంతో, బ్యాటర్ ఒక్క క్షణం అసలు ఏం జరిగిందో అర్థం కాలేదు. తన కండ్లను తానే నమ్మలేక పోయినట్టు ముఖం పెట్టి పెవిలియన్ బాట పట్టాడు. ఈ వీడియో ఆన్‌లైన్‌లో తెగ వైరల్ అవుతోంది. బాల్ ఆఫ్ ది సెంచరీ అంటూ కామెంట్లు పెడుతున్నారు.యాషెస్ సిరీస్‌తో 1993లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన వార్న్ ఇంగ్లండ్‌పై సంచలన ప్రదర్శన చేశాడు. ఓల్డ్ ట్రఫోర్డ్ స్టేడియంలో జరిగిన టెస్టుల్ మైక్ గాటింగ్‌ను సూపర్ బంతితో బౌల్డ్ చేశాడు. బంతి గింగిరాలు తిరుగుతూ అనూహ్యంగా ఆఫ్‌సైడ్ టర్న్ అయ్యి వికెట్లకు తాకింది. ఒక్క క్షణం గాటింగ్‌కు ఏమీ అర్థం కాలేదు. అంపైర్‌తో పాటు మైదానంలోని ప్రేక్షకులంతా వార్న్ ఏం డెలివరీ వేశాడురా అంటూ ఆశ్చర్యంలో మునిగిపోయారు.

## ధోనీ కంటే మా ఫోక్స్ చురుకైన వికెట్ కీపర్..

# ఇంగ్లండ్ దిగ్గజం



ప్రపంచ క్రికెట్‌లోని గొప్ప వికెట్ కీపర్ల ప్రస్తావన వచ్చినప్పుడల్లా.. భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ పేరు ముందు వరుసలో ఉండడం ఖాయం. అంతర్జాతీయ క్రికెట్‌లో మన మహీ భాయ్ వికెట్ కీపర్‌గా అంతగా తన ముద్ర వేశాడు మరి. ధోనీ లాంటి ఎంత గొప్ప వికెట్ కీపర్ లేడంటూ ప్రపంచమంతా కీర్తిస్తుంటే.. ఇంగ్లండ్ మాజీ ఆటగాడు అలెక్ స్టెవార్ట్ మాత్రం సంచలన ఆరోపణలు చేశాడు. 'వికెట్ల వెనకాల ధోనీ ఎంతో చురుకైనవాడు. అయితే.. మా బెన్ ఫోక్స్ అతడికంటే చాలా షార్ప్' అని అన్నాడు.'ధోనీ వికెట్ కీపింగ్ చూశాం. కానీ, ఫోక్స్ చాలా తెలివైన కీపర్. అతడి చేతుల వేగం సెకన్లలోపే. అతడికి సహజ యంగా వచ్చిన టాలెంట్ అది. నేను సర్రే క్రికెట్ క్లబ్ డైరెక్టర్‌గా ఉన్నరోజుల్లో ఫోక్స్‌ను నిశితంగా గమనించాను. అతడు వచ్చిన చాన్స్‌ను వదులుకోడు. క్షణాల్లో బ్యాటర్లను బోల్తా కొట్టిస్తాడు. ఇక బ్యాటర్‌గానూ ఫోక్స్ అదరగొడుతున్నాడు 'అని స్టెవార్ట్ వెల్లడించాడు.ధోనీ, అలెక్ స్టెవార్ట్‌భారత పర్యటనలో ఆకట్టుకుంటున్నఫోక్స్ ఇప్పటివరకూ 22 టెస్టుల్లో ఇంగ్లండ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. కీపర్‌గా అద్భుతంగా రాణించిన అతడు 22 క్యాచ్‌లు పట్టడమే కాకుండా 8 స్టంపౌట్‌లు చేశాడు. అంతేకాదు 30.72 సగటుతో 1,014 రన్స్ కొట్టాడు. వైజాగ్ టెస్టులో అతడు వెయ్యి పరుగులు పూర్తి చేసుకున్న అతడు ఈ ఫీట్ సాధించిన 12వ ఇంగ్లండ్ వికెట్ కీపర్‌గా రికార్డు నెలకొల్పాడు.ఇక ధోనీ విషయానికొస్తే.. 41 ఏండ్ల వయసులోనూ వికెట్ కీపర్‌గా రాణిస్తున్నాడు. ఐపీఎల్ 16వ సీజన్ ఫైనల్లో గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ రెప్పపాటులో స్టంపౌట్ చేసి ఆశ్చర్యపరిచాడు.ధోనీ స్టంపౌట్ చేశాక షాక్‌లో గిల్‌ఈ లెజెండరీ కెప్టెన్ టెస్టుల్లో 256 క్యాచ్‌లు, 38 స్టంపింగ్స్ చేశాడు. వన్డేల్లో 123 స్టంపింగ్స్ చేసి, 321 క్యాచ్‌లు పట్టిన మహీ భాయ్..టీ20ల్లోనూ 57 క్యాచ్‌లు, 34 స్టంపింగ్స్‌తో అదరగొట్టాడు.

## మైదానంలో మాటలకందని విషాదం..

### పిడుగుపాటుకు బలైన ఫుట్‌బాలర్



ఆట ఏదైనా సరే అప్పుడప్పుడు మైదానంలో చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతుండడం చూసుంటాం. కానీ, ఇది మాత్రం కనీవినీ ఎరుగని విషాదం. మైదానంలో పిడుగుపడి ఓ ఫుట్‌బాలర్ ప్రాణాలు కోల్పోయాడు. హృదయ విదారకమైన ఈ సంఘటన ఇండోనేషియా జరిగింది. స్టేడియంలో ఓ ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతుండగా ఒక ఆటగాడిపై పిడుగు పడింది.దాంతో, అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. అప్పటిదాకా మైదానంలో చురకుగా కదిలిన ఆ ఫుట్‌బాలర్ క్షణాల్లోనే కన్నుమూ యడం చూసి సహచరులంతా కన్నీటి సంద్రంలో మునిగి పోయారు. ఆ ప్రమాదానికి సంబం ధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది.ఆదివారం ఎఫ్‌బీఐ సబంగ్ బాండుంగ్ ఫుట్‌బాల్ క్లబ్ జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. గోల్ కొట్టేం దుకు ఇరుజట్ల ఆటగాళ్లు పోటాపోటీగా తలపడుతుండగా.. మైదానంలో ఉన్న సబంగ్ ఆట గాడిపై పిడుగు పడింది. ఆ శబ్దం విని అందూరూ మైదానంలోనూ పడుకుండిపోయారు. కాసే పటికి అందరూ లేచారు. కానీ, అతడు మాత్రం అచేతనంగా పడిఉన్నాడు. వెంటనే స్టేడియ ంలోని సిబ్బంది అతడిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. కానీ, అప్పటికే ఆ ఫుట్‌బాలర్ ప్రాణాలు విడిచినట్టు డాక్టర్లు తెలిపారు.

## రాజ్‌కోట్‌లో టీమిండియాకు గుజరాతీ రుచులు..

### రాజమందిరాన్ని తలపించే గదులు



వైజాగ్ టెస్టులో ఇంగ్లండ్‌ను చిత్తు చేసి సిరీస్ సమం చేసిన భారత జట్టు మూడో టెస్టుకు సిద్ధమవుతోంది. సిరీస్‌లో కీలకమైన ఈ మ్యాచ్ కోసం ఇప్పటికే టీమిండియా రాజ్‌కోట్ చేరుకుంది. సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అక్కడి సయాజీ హోటల్ క్రికెటర్లకు బస ఏర్పాటు చేసింది. ఫిబ్రవరి 19వ తేదీ వరకు ఇదే హోటల్‌లో భారత ఆటగాళ్లు ఉండనున్నారు. దాంతో హోటల్ సిబ్బంది రాజుల కాలం నాటి అలంకరణతో గదులను చక్కగా ముస్తాబు చేశారు.'విదేశీ పర్యటనల్లో భారత జట్టు సభ్యులు వెస్టర్న్ థీమ్‌తో ఉన్న గదుల్లోనే ఉంటారు. కాబట్టి మేము వాళ్లకు కొత్తదనం ఉండేలా, మన సంస్కృతిని ప్రతిబింబించేలా రూమ్స్‌ను డెకరేట్ చేశాం' అని హోటల్ డైరెక్టర్ ఉర్వేశ్ పురోహిత్ తెలిపాడు.అంతేకాదండోయ్.. రోహిత్ సేనకు పసందైన విందు ఇవ్వాలని అక్కడి చెఫ్‌లు నోరూరించే గుజరాతీ వంటకాలుసిద్ధం చేస్తున్నారు. ఫఫ్డా, జిలేబీ, ఖాఖ్రా, గథియా, థెప్లాలతో పాటు బ్రేక్‌ఫాస్ట్‌గా ఖమ్న్ వడ్డించనున్నారు. ఇవేకాకుండా కతియవాడి ప్రత్యేక భోజనం అయిన దహి టికారి, వఘెరెల రొట్లో(సజ్జలతో చేసిన రొట్టె)తో పాటు డిన్నర్‌లో కఢీని సర్వ్ చేయనున్నారు.నోరూరించే గుజరాతీ వంటకాలురాజ్‌కోట్ వేదికగా ఫిబ్రవరి 15న భారత్, ఇంగ్లండ్‌ల మధ్యమూడో టెస్టు జరుగనుంది. వైజాగ్ టెస్టు తర్వాత అబుదాబీకి వెళ్లిన బెన్ స్టోక్స్ సేన మరో రెండు రోజుల్లో భారత్‌కు రానుంది. కీలకమైన ఈ టెస్టులో విజయంపై ఇరుజట్లు కన్నేశాయి. అయితే.. ఇరుజట్లను గాయాలు వేధిస్తున్నాయి.

ఇంగ్లండ్ స్పిన్నర్ జాక్ లీచ్ సిరీస్ మొత్తానికి దూరం కాగా.. టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ మూడో టెస్టు ఆడతారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.తొలి రెండు టెస్టులక దూరమైన విరాట్ కోహ్లీ.. ఏకంగా సిరీస్ మొత్తం ఆడకపోవడం భారత్‌కు పెద్ద లోటే. అయి తే.. కుర్రాళ్లు యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రజత్ పాటిదార్‌లు అద్భుతంగా రాణిస్తూ సీని యర్ల స్థానాన్ని భర్తీ చేస్తున్నారు. దాంతో, రోహిత్ సేన రాజ్‌కోట్ టెస్టులో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగనుంది.

# అతడు ఆడకపోవడం టెస్టు క్రికెట్‌కు అవమానకరం

## : బ్రాడ్



భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ మొత్తానికి దూరమవ్వడంతో మాజీ క్రికెటర్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్ కోహ్లీల సమరాన్ని మిస్ అవుతున్నామని కొందరు నిట్టూరుస్తున్నారు. రాజ్‌కోట్ టెస్టుకు ముందు ఇంగ్లండ్ లెజెండరీ పేసర్ స్టువార్ట్ బ్రాడ్ సైతం ఇదే అభిప్రాయం వెలిబుచ్చాడు. కోహ్లీ ఆడకపోవడం అనేది టెస్టు క్రికెట్‌కు ఎంతో అవమానకరం అని బ్రాడ్ వెల్లడించాడు.టీమిండియా ఒక చాంపియన్ ప్లేయర్‌ను మిస్ అవుతోంది. కోహ్లీ ఆడకపోవడం టెస్టు ఫార్మాట్‌కు పెద్ద అవమానం లాంటిది. అతడొక గొప్ప ఆటగాడు. ఆట పట్ల విరాట్ అంకితభావం, మైదానంలో చిరుతను తలపించే అతడి దూకుడు అందరికీ ఇష్టమే. అయితే.. కొన్నిసార్లు వ్యక్తిగత కారణాలు ఎంతటి ప్లేయర్‌ను అయినా ఆటకు దూరం చేస్తాయి. కోహ్లీ ఆడకపోవడం అనేది యువ ఆటగాళ్లకు మంచి చాన్స్. భారత బ్యాటింగ్ లైనప్ పటిష్టంగా ఉంది. కొందరు కుర్రాళ్లు ఎక్కువ కాలం జట్టుకు సేవలందిస్తారు' అని బ్రాడ్ తెలిపాడు.విరాట్ కోహ్లీఅంతేకాదు భారత పర్యటనలోనూ బజ్‌బాల్ విజయవంతమైందని ఈ మాజీ పేసర్ అన్నాడు. 'ఈమధ్య కాలంలో బెన్ స్టోక్స్ బృందం చేసిన అద్భుతాల్లో ఉప్పల్ టెస్టు విజయం ఒకటి. అంతకుముందు ఇంగ్లండ్ 3-0తో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఆ తర్వాత న్యూజిలాండ్‌ను మేము ఓడించాం. మొత్తంగా చూస్తే.. బజ్‌బాల్ సక్సెస్ అయినట్టే' అని బ్రాడ్ వెల్లడించాడు.స్టువార్ట్ బ్రాడ్‌అత్యధిక వికెట్ల వీరుడు ప్రపంచంలోని మేటి బౌలర్లలో ఒకడైన బ్రాడ్ నిరుడు జూలైలో రిటైర్మెంట్ ప్రకటించాడు. స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన యాషెస్ సిరీస్ అనంతరం అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకున్నాడు. ఇంగ్లండ్ తరఫున 167 టెస్టులు ఆడిన ఈ పేసర్ 604 వికెట్లు పడగొట్టాడు. వన్డేలతో కలిపి మొత్తంగా 800 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. తద్వారా ఇంగ్లండ్ తరఫున రెండో అత్యధిక వికెట్ల వీరుడుగా నిలిచాడు. అంతేకాదు ఆసీస్‌పై 150 వికెట్లు తీసిన తొలి ఇంగ్లండ్ బౌలర్‌గా గుర్తింపు సాధించాడు.

# సీఎస్కే బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ బ్యూటీ..!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్17వ సీజన్ ప్రారంభానికి ముందే వార్తల్లో నిలుస్తోంది. ఈ మధ్యే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఎతిహాద్ ఎయిర్‌వేస్ కంపెనీకి స్పాన్సర్‌షిప్ హక్కులు కట్టబెట్టిన సీఎస్కే.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ బ్యూటీ కత్రినా కైఫ్ ఎంపిక చేసింది. అయితే.. ఈ విషయాన్ని చెన్నై మేనేజ్‌మెంట్ అధికారింగా వెల్లడించలేదు.సీఎస్కే కొత్త స్పాన్సర్ ఎతిహాద్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న కత్రినా.. ధోనీ సేనకు ప్రచారకర్తగా వ్యవహరించనుంది. ధూమ్, టైగర్ జిందా, బాంగ్ బాంగ్, సింగ్ ఈజ్ కింగ్ వంటి సినిమాలతో పాపులర్ అయిన కత్రినా.. బాలీవుడ్ హీరో, 'ఉరి' ఫేమ్ విక్కీ కౌశల్‌ను 2021లో పెండ్లి చేసుకున్న విషయం తెలిసిందే.

ఐపీఎల్ 17వ సీజన్‌ను మార్చి 23న ప్రారంభించేందుకు బీసీసీఐ సన్నాహకాలు చేస్తోంది. ఈసారి చెన్నై డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనుంది. నిరుడు అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్లో ధోనీ సేన గుజరాత్ టైటాన్స్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది.ఐదోసారి చాంపియన్‌గా అవతరించి ముంబై ఇండియన్స్ రికార్డును సమం చేసింది. చెన్నైకు రికార్డు ట్రోఫీలు అందించిన కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కెరీర్‌లో చివరి సీజన్‌కు సిద్ధమవుతున్నాడు. 41 ఏండ్ల ధోనీ 2024 ఎడిషన్‌తో ఐపీఎల్‌కు వీడ్కోలు పలికుతాడనే వార్తలు వినిపిస్తున్నాయి.

# మళ్లీ పసుపు జెర్సీతో రైనా..

## ఈసారి వెటరన్ లీగ్‌లో



భారత మాజీ ఆల్‌రౌండర్ సురేశ్ రైనామళ్లీ పసుపు రంగు జెర్సీలో కనిపించబోతున్నాడు. మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ కలిసి టీమిండియాకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన రైనా.. అనంతరం ఇండియన్ ప్రీమియర్ లీగ్ చెన్నై సూపర్ కింగ్స్ ప్రధాన ఆటగాడిగా చితక్కొట్టాడు.కొన్నాళ్లుగా ఆటకు దూరమైన ఈ లెఫ్ట్ హ్యాండర్ ఇండియన్ వెటరన్ ప్రీమియర్ లీగ్ ఆరంభ సీజన్‌లో అభిమానులను అలరించనున్నాడు. ఈ డాషింగ్ బ్యారట్ సొంత రాష్ట్రం ఉత్తరప్రదేశ్ సారథిగా బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని రైనా సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు.'అందరికి హాయ్. నేను సురేశ్ రైనా. ఇండియన్ వెటరన్ ప్రీమియర్ లీగ్‌లో భాగం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నేను ఉత్తరప్రదేశ్ టీమ్ తరఫున ఆడుతున్నా. ఈ లీగ్‌తో వెటరన్ క్రికెటర్లతో మళ్లీ మమేకం అయ్యే చాన్స్ దొరికింది' అంటూ రైనా తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు.ఐవీపీఎల్ ఫిబ్రవరి 23 నుంచి మార్చి 3 వరకు జరుగనుంది. ఈ మెగా టోర్నీలో మొత్తం ఆరు జట్లు పాల్గొననున్నాయి. వీవీఐపీ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ లెజెండ్స్, రెడ్ కార్పెట్ ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్ వారియర్స్, తెలంగాణ టైగర్స్, ముంబై చాంపియన్స్ జట్లు టైటిల్ కోసం హోరాహోరీగా తలపడనున్నాయి.భారత జట్టు మాజీ ఆటగాళ్లు వీరేంద్ర సెహ్వాగ్, మునాఫ్ పటేల్, రజత్ భాటియా, ప్రవీణ్ కుమార్, యుసుఫ్ పఠాన్‌లు పాల్గొననున్నారు. వీళ్లతో పాటు వెస్టిండీస్ మాజీ విధ్వంసక ఓపెనర్ క్రిస్ గేల్, దక్షిణాఫ్రికా మాజీ ఓపెనర్ హెర్షలీ గిబ్స్‌లు కూడా తమ కళాత్మక షాట్లతో ఫ్యాన్స్‌ను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.

# ఇదీ వాళ్లదే.. అండర్-19 ప్రపంచకప్ టైటిల్

## ఎగరేసుకుపోయిన ఆస్ట్రేలియా

యువభారత జట్టుకు పరాభవం తప్పలేదు! అద్వితీయ ప్రదర్శనతో అజేయంగా ఫైనల్‌కు చేరిన యంగ్‌ఇండియా.. తుదిపోరులో కంగారూల అడ్డంకిని అధిగమిం చలేకపోయింది!నిరుడు సీనియర్ ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో రోహిత్‌సేన పరాజయం పాలవగా.. ఇప్పుడు అదే తరహాలో యంగ్‌ఇండియాకూడా ఆసీస్ చేతిలోనే ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది!

బెనోనీ (దక్షిణాఫ్రికా): అండర్-19 ప్రపంచకప్‌లో అపజయం ఎరగకుండా.. ఫైనల్ చేరిన యువభారత జట్టుకు చివర్లో చుకెక్కదురైంది. ఆదివారం జరిగిన తుదిపోరులో యంగ్‌ఇండియా 79 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడింది. డిఫెండింగ్ చాంపియన్‌గా ఈ టోర్నీలో అడుగుపెట్టి వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకొచ్చిన యంగ్‌ఇండియా.. అదే జోరు కొనసాగించడంలో విఫలమైంది. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. హర్జాస్ సింగ్ (55బీ 3 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకం సాధించగా.. కెప్టెన్ వైబ్‌గెన్ (48), హ్యారీ డిక్సన్ (42), ఒలీవర్ (46లి) రాణించారు.భారత బౌలర్లలో రాజ్ లింబాని 3, నమన్ తివారి రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం అండర్ ప్రపంచకప్ ఫైనల్స్ చరిత్రలోనే అత్యధిక లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన యంగ్‌ఇండియా 43.5 ఓవర్లలో 174 పరుగులకు ఆలౌటైంది. ఆదర్శ్ (47), మురుగన్ అభిషేక్




(42) కాస్త పోరాడగా.. కెప్టెన్ ఉదయ్ సహారాన్ (8), సచిన్ దాస్ (9), అర్షిన్ (3), ప్రియాన్షు (9), అవవెల్లి అవనీశ్ రావు (0) విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో మహ్లీ బ్రాడ్‌మన్, మెక్‌మిలన్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. మహ్లీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', ఆసీస్ పేసర్ క్వెన ఎంపెకాకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి.

అచ్చం అలాగే!నిరుడు సొం తగడ్డపై జరిగిన సీనియర్ వన్డే ప్రపంచకప్‌లో రోహిత్‌శర్మ సారథ్యంలోని భారత జట్టు భారీ ఆశలతో అడుగుపెట్టి.. అందుకు తగ్గట్లే పరాజయం ఎరగకుండా ఫైనల్ చేరింది. ఇప్పుడు అచ్చం అదే రీతిలో యువ భారత జట్టు ఒక్క ఓటమి లేకుండానే అండర్-19 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. లీగ్‌దశలో ఆడిన తొమ్మిది మ్యాచ్‌ల్లోనూ రోహిత్‌సేన విజృంభిస్తే.. తాజాగా యంగ్‌ఇండియా కూడా గ్రూప్ దశ, సూపర్ సిక్స్‌లో ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా విజృంభించింది. సీనియర్ ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్ సెంచరీల మోత మోగిస్తే.. తాజా టోర్నీలో ముషీర్ ఖాన్, సచిన్ దాస్, ఉదయ్, అర్షిన్ శతకాలు నమోదు చేసుకున్నారు.

నవంబర్ 19న దాదాపు లక్ష మందికి పైగా అభిమానుల సమక్షంలో అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్లో ఆస్ట్రేలియా టాస్ గెలువగా.. తాజా పోరులోనూ అదే సీన్ రిపీట్ అయింది. అప్పుడు టీమ్ఇండియా మొదట బ్యాటింగ్ చేసి 240 పరుగులకు పరిమితమైతే.. ఇప్పుడు 254 పరుగుల లక్ష్యఛేదనలో యంగ్‌ఇండియా తడబడింది. టోర్నీ ఆసాంతం పరుగుల వరద పారించిన కోహ్లీ, రాహుల్,

రోహిత్ తుదిపోరులో ఓ మోస్తరుగా ఆడగా.. తాజా మ్యాచ్‌లో టాపార్డర్ వైఫల్యమే దెబ్బ కొట్టింది. దీంతో ఆస్ట్రేలియా ఇటీవలి కాలంలో వరుసగా వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్, వన్డే ప్రపంచకప్, అండర్-19 ప్రపంచకప్ ఫైనల్స్‌లో భారత్‌పై విజయాలు సాధించింది.4 అండర్-19 ప్రపంచకప్‌లో యువభారత జట్టు రన్నరప్‌గా నిలువడం ఇది నాలుగోసారి. ఇప్పటి వరకు తొమ్మిదిసార్లు ఫైనల్ చేరిన యంగ్‌ఇండియా 5 సార్లు ట్రోఫీ చేజిక్కించుకుంది.

# హిలేరియస్‌గా వెన్నెల కిషోర్ ‘చారి 111’ ట్రైలర్

టాలీవుడ్ స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘చారి 111’ . తమిళ ముద్దుగుమ్మ సంయుక్త విశ్వనాథన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. టీజీ కీర్తికుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా మార్చి 01న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి కాన్సెప్ట్ టీజర్‌ను విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. 1992లో ఇండియా పాకిస్థాన్ కలిసి ఒక జాయింట్ అగ్రిమెంట్ చేసుకున్నారు. ఇకపై రెండు దేశాల్లో ఎలాంటి అణ్వాయుధాలు గానీ బయోలాజికల్ ఆయుధాలు కానీ తయారు చేయగూడదు అనే సంభాషణతో ట్రైలర్ మొదలవుతుంది. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. టెర్రరిజంకు చెందిన ఒక సీక్రెట్ గ్రూప్ కోవర్ట్ ఏజెన్సీ స్టార్ట్ చేయాలనీ చూస్తుంది. ఒకవేళ అది స్టార్ట్ అయితే దేశానికి ప్రమాదం. ఇక ఇది కనిపెట్టే సీక్రెట్ స్పైగా ఏజెంట్‌గా వెన్నెల కిషోర్ కనిపించనున్నారు. ఇక సీనియర్ నటుడు మురళి శర్మ ఈ సినిమాలో స్పై ఏజెన్సీ హెడ్?గా కనిపించనున్నారు. ట్రైలర్ మొత్తం ఫన్ ఎంటర్‌టైనర్‌గా సాగింది. ఈ సినిమాను బర్కత్ స్టూడియోస్ బ్యానర్‌పై అదితి సోని నిర్మిస్తుంది.






# ఎలాగోలా పుట్టేశాను.. సిగ్గు లేకుండా అడుగుతున్న చెప్పండి

## : జగపతి బాబు


ఒకప్పుడు ఫ్యామిలీ హీరోగా ప్రేక్షకులని ఎంతగానో అలరించిన జగపతి బాబు ఇప్పుడు రూట్ మార్చి సపోర్టింగ్ క్యారెక్టర్స్‌లో నటిస్తున్నాడు. బాలకృష్ణ నటించిన లెజెండ్ సినిమాతో విలన్‌గా మారిన ఈ స్టార్ హీరో ఆ తర్వాత ఎన్నో సినిమాలలో సపోర్టింగ్ క్యారెక్టర్స్ చేశాడు. వీలున్నప్పుడు ప్రధాన పాత్రలలో కూడా సినిమాలు చేస్తున్నాడు. ఏ తరహా పాత్రలోనయినా ఇమిడిపోతూ తనలోని నటుణ్ణి తెరపై కొత్తగా ఆవిష్కరిస్తున్నారు జగపతిబాబు. అయితే ఈ నటుడు సోషల్ మీడియాలో ఎక్కువ యాక్టివ్ ఉంటాడన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో ఎప్పుడు ఏదో ఒక పోస్ట్‌తో అందరినీ పలుకరిస్తుంటాడు జగ్గూభాయ్. ఇప్పుడు తాజాగా ఓ పోస్టు పెట్టి వార్తల్లో నిలిచాడు. నేడు జగపతి బాబు పుట్టినరోజు. అయితే తన పుట్టినరోజును తానే సెలబ్రేట్ చేసుకుంటూ.. సరదాగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. "ఎలాగోలా పుట్టేశాను. సిగ్గు లేకుండా అడుగుతున్న, మీ అందరి ఆశీస్సులు నాకు కావాలి.. రెండోది ఎక్కువసేపు ఆలోచించకుండా తొందరగా డిసైడ్ చేయండి. ఈ రెండిట్లో ఏది కొట్టమంటారు" అంటూ ఒకవైపు మిల్క్ బాటిల్ ఇంకోవైపు గ్లేన్‌ఫిడిచ్ ఆల్కహాల్ బాటిల్‌తో ఫొటో దిగి పోస్ట్ చేశాడు.



కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## ‘షీనా బోరా’ హత్య కేసుపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ..

# ఆసక్తికరంగా ట్రైలర్




2015లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షీనా బోరా హత్య కేసుపై డాక్యుమెంటరీ తీస్తున్నట్లు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ‘ది ఇంద్రాణీ ముఖర్జియా స్టోరీ: బరీడ్ ట్రూత్’ అనే పేరుతో ఈ డాక్యుమెంటరీ రానుండగా.. ఇందుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రీసెంట్‌గా విడుదల చేసింది చిత్రబృందం. ఇక ఫస్ట్ లుక్‌తోనే ఈ డాక్యుమెంటరీకి ఫుల్ పాపులారిటీ రాగా తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ విడు దల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. 2015లో షీనాబోరా హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. కన్నతల్లే కూతుర్ని చంపేసిన వైనం అందర్నీ విస్మయానికి గురి చేసింది. ఏప్రిల్, 2012 సంవత్సరంలో 24 ఏళ్ల షీనా బోరాను తల్లి ఇంద్రాణి ముఖర్జీ, ఆమె అప్పటి డ్రైవర్ శ్యాంవర్ రాయ్, ఆమె మాజీ భర్త సంజీవ్ ఖన్నాలతో కలిసి కారులో గొంతుకోసి చంపారు. ఆ తర్వాత రాయ్‌గఢ్ జిల్లాలోని అడవిలో ఆమె మృతదేహాన్ని కాల్చివేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఈ కేసు దేశ వ్యాప్తంగా అప్పట్లో పెను సంచలనం సృష్టి ంచింది. ఇక ఈ కేసులో ప్రధాన నింది తురాలిగా ఉన్న ఇంద్రాణి ముఖర్జీ గత ఆరు న్నర సంవత్సరాలుగా జైలులో ఉండి మే 2022 లో జైలు నుంచి విడుదలయ్యారు. అయితే ఇంద్రాణి ముఖర్జీ జీవితం ఆధా రంగా ఈ డాక్యూమెంటరీ రానున్నట్లు తెలుస్తుంది.

# తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్‌కు బేబీ నిర్మాత భారీ విరాళం


తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరిగిన విషయం తెలిసిందే. ఇక ఈ ఎన్నికలలో గుడుంబా శంకర్ దర్శకులు వీరశంకర్ నేతృత్వంలోని ప్యానల్ ఘన విజయం సాధించింది. కాగా ఈ ప్యానల్‌లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన వీరశంకర్ తో పాటు ఉపాధ్యక్షులుగా బేబీ దర్శకుడు సాయి రాజేష్‌తో పాటు ‘విశ్వంభర’ దర్శకుడు వశిష్ట భారీ మెజారిటీతో



గెలుపొందారు. అయితే వీరశంకర్ ప్యానల్ గెలిచిన సందర్భంగా.. బేబి చిత్రంతో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందు కున్న యువ నిర్మాత ఎస్‌కేఎన్ ఈ విజయోత్సవ సభలో తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యుల గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం కోసం తనవంతుగా రూ. 10 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించారు. తన స్నేహితులైన దర్శకులు అందించారు.

# మాస్ మహారాజా ర్యాంపేజ్..

## మూడు రోజుల్లో రూ.30 కోట్లు




టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా వచ్చిన తాజా చిత్రం ‘ఈగల్’. ఈ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా ఫిబ్రవరి 9న ప్రేక్షకుల మందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. మొదటిరోజు నుంచే ఈ సినిమా కలెక్షన్స్‌లో దూసుకుపోతుంది. తొలి రోజే రూ. 11 కోట్లకుపైగా గ్రాస్ వసూళ్లతో చెలరేగిన ఈగల్.. తర్వాత రెండు రోజులు కూడా అదే దూకుడు కొనసాగించింది. మూడు రోజులు కలిపి ప్రపంచవ్యాప్తంగా రూ. 30.6 కోట్లు వసూళ్లు రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇక ఈ మూవీలో అనుపమపరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. కావ్య థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటించారు.

ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ‘ఈగల్’.. సహదేవ్‌వర్మ(రవితేజ) నడుపుతున్న ఓ సీక్రెట్ నెట్‌వర్క్. అటు పోలీసులకూ, ఇటు నక్సలైట్లు, తీవ్రవాదులతోపాటు ఇతర దేశాలకు చెందిన కొందరు వ్యక్తులకు కూడా ఈ ‘ఈగల్’ ఓ లక్ష్యంగా ఉంటుంది. చిత్తూరుజిల్లా తలకోన అడవుల్లోని ఓ దూది మిల్లు తోపాటు, పోలెండ్‌లో కూడా సహదేవ్‌వర్మ నడుపుతున్న ‘ఈగల్’ యాక్టివిటీస్ బహిర్గతమవుతుంటాయి. ఈ వ్యవహారంపై జర్నలిస్ట్ నళిని రాసిన ఓ కథనంతో ఈ కథ మొదలవుతుంది. అది చిన్న కథనమే అయినా..

దేశంలో పెను ప్రకంపనాలకు దారితీస్తుంది. కారణం ఆ కథనం ‘ఈగల్’కి చెందినది కావడమే. అసలు ఈ సహదేవ్ వర్మ ఎవరు? ఈగల్ నెట్‌వర్క్ టార్గెట్ ఏంటి? తలకోన అడవులకూ ‘ఈగల్’కు గల సంబంధమేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

# మెగాస్టార్ ‘విశ్వంభర’

## కోసం ఫిలిం సిటీలో భారీ సెట్.?



పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘విశ్వంభర’. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార’ ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష దాదాపు 18 ఏండ్ల తర్వాత చిరంజీవితో కలిసి ఇందులో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ షూటింగ్ సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సిని మాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్‌ను వేస్తున్నట్లు సమాచారం. ఇక ఈ సెట్‌లో మెగాస్టార్‌తో పాటు విలన్స్‌పై భారీ యాక్షన్ సీన్స్‌ను షూట్ చేయనున్నట్లు టాక్. అయితే ఈ సీక్వెన్స్‌లో చిరంజీవి గెటప్ చాలా థ్రిల్లిం గ్‌గా ఉంటుందని యాక్షన్ విజువల్స్‌గా కూ డా గూస్‌బంప్స్ తెప్పిస్తాయని తెలుస్తుంది. ఇక ఇదే గనుక నిజం అయితే మెగా ఫ్యాన్స్‌కు చాలా రోజుల తర్వాత ఫుల్ మీల్స్ అని చెప్పాలిఇక ఈ మూవీ సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com